
ఖమ్మం నియోజకవర్గ
ప్రజా ఆశీర్వాద సభకు స్వాగతం... సుస్వాగతం
భారత రాష్ట్ర సమితి ఎన్నికల మ్యానిఫెస్టో - 2023
కేసీఆర్ బీమా..ప్రతి ఇంటికీ భీమా
రూ. 5 లక్షల బీమా
ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భీమా సౌకర్యం
తెల్ల రేషన్ కార్డున్న 93 లక్షల కుటుంబాలకు లబ్ది
రైతుబంధు
రూ. 16,000
మొదటి ఏడాది నుంచే రూ.12,000..
దశలవారీగా ఐదేండ్లలో రూ.16 వేలకు పెంపు
కేసీఆర్ ఆరోగ్యరక్ష
15 లక్షలు
అర్హులైన పౌరులందరికీ ప్రస్తుతం అందిస్తున్న
ఆరోగ్య బీమా పరిమితి రూ.15 లక్షలకు పెంపు
ఆసరా పెన్షన్ 5,016/-
దివ్యాంగులకు 6 వేలు
దశలవారీగా పెంపుదల
మొదటి ఏడాది రూ.3,016/- అందజేత
గ్యాస్ సిలిండర్
రూ.400కే
ధరల పెరుగుదల నేపథ్యంలో పేద కుటుంబాలకు
రూ.400కే వంటగ్యాస్ సిలిండర్
అన్నపూర్ణ పథకం
అందరికీ సన్నబియ్యం
రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డుపై
సన్నబియ్యం సరఫరా
అగ్రవర్ణ పేదలకు
గురుకులాలు
ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున
అగ్రవర్ణ పేదల కోసం గురుకులాల నిర్మాణం
సౌభాగ్యలక్ష్మీ
రూ.3,000
అర్హులైన పేద కుటుంబాల
మహిళలకు జీవనభృతి
మహిళా సమాఖ్యలకు
సొంత భవనాలు
దశలవారీగా రాష్ట్రంలోని మహిళా
సమాఖ్యలకు సొంత భవనాల నిర్మాణం
మీ కష్టాలకు, బాధలకు తోడుగా నేను ఉంటా...
ఖమ్మం పిలుస్తుంది రండి...
వేలాదిగా వచ్చి జయప్రదం చేయండి...
మన ఖమ్మం - మన "అజయ్"
సామాన్యుడి కోసం....
కేసీఆర్ సంకల్పం...
ప్రజా ఆశీర్వాద సభ
నేడు ది. 05-11-2023 ఆదివారం
సమయం : మధ్యాహ్నం 2 గంటలకు
స్థలం : SR & BGNR డిగ్రీ కళాశాల మైదానం, ఖమ్మం.
ఖమ్మంలో పువ్వాడ అజయ్ కుమార్ గారి విజయాన్ని కాంక్షిస్తూ
జరిగే ప్రజా ఆశీర్వాద సభలో ఎన్నికల సమరశంఖం
పూరించడానికి విచ్చేయుచున్న గౌ॥ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి
స్వాగతం.. సుస్వాగతం...
మీ
పువ్వాడ అజయ్‌కుమార్
ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ ఎం.ఎల్.ఎ అభ్యర్థి
BHARAT RASHTRA SAMITHI
BRS
భారత రాష్ట్ర సమితి
కారు గుర్తుకే మన ఓటు
బిఆర్ఎస్ పార్టీ, ఖమ్మం జిల్లా


ప్రజా ఆశీర్వాద సభ కు
విచ్చేస్తున్న గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి
స్వాగతం-సుస్వాగతం
భారత రాష్ట్ర సమితి ఎన్నికల మ్యానిఫెస్టో - 2023
రూ. 5 లక్షల బీమా
రైతుబంధు
రూ. 16,000
కేసీఆర్ ఆరోగ్యరక్ష
15 లక్షలు
ఆసరా పెన్షన్ 5,016/-
దివ్యాంగులకు 6 వేలు
గ్యాస్ సిలిండర్
రూ.400కే
అన్నపూర్ణ పథకం
అందరికీ సన్నబియ్యం
అగ్రవర్ణ పేదలకు
గురుకులాలు
సౌభాగ్యలక్ష్మీ
రూ.3,000
మహిళా సమాఖ్యలకు
సొంత భవనాలు
మీ కష్టాలకు, బాధలకు తోడుగా నేను ఉంటా...
కారు గుర్తుకే మన ఓటు
స్థలం : ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం
భారత రాష్ట్ర సమితి -కొత్తగూడెం నియోజకవర్గం




# భారీగా ఎండు గంజాయి పట్టివేత

## -వివరాలు వెల్లడించిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నేర నియంత్రణలో భాగంగా అబ్కారీ శాఖ కమీషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమీషనర్ సూచనలతో, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం జిల్లా అబ్కారీ అధికారి జానయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్, ఖమ్మం ఏసీ ఎన్ఫోర్స్మెంట్, కొత్తగూడెం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది శనివారం ఉదయం బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి కారులో తరలిస్తున్న 63.5కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ తెలిపారు. కొత్తగూడెం ఎండు గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు ఈ ఉదయం మొరంపల్లి బంజర సర్కిల్ వద్ద వాహన తనిఖీలు జరిపేటప్పుడు ఒక స్విఫ్ట్ డిజైర్ కార్



అనుమానస్పదంగా వస్తుండగా దానిని నిలువరించడానికి ప్రయత్నించగా ఆపకుండా కొద్ది దూరం దూసుకెళ్లి ముందున్న ఒక ద్విచక్ర వాహనాన్ని, ఆటోని గుద్దుకొని రోడ్ పక్కకు ఆగిపోయి కారులోని ముగ్గురు వ్యక్తులు దిగి పారిపోతుండగా సిబ్బంది సహాయంతో ఇద్దరినీ పట్టుకోగలిగి కారును తనిఖీ చేయగా డిక్కీలో తెల్లటి బస్తా సంచులతో నింపి రవాణా చేయుచున్న 63.5 కేజీల ఎండు గంజాయిని గుర్తించారు. ముద్దాయిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఒలని చిత్తూరుకి చెందిన తులసిరామన్, గణేష్ కుమార్, పారిపోయిన వ్యక్తి తమిళనాడుకు చెందిన అసరుతిన్ అని, వారు ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి చిత్తూరుకి ఎండు గంజాయిని, రవాణాకు వాడిన కారును, వారి వద్ద లభించిన పదునైన కత్తిని, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, భద్రాచలం అబ్కారీ స్టేషన్‌కి తరలించినట్లు, స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.16లక్షలు వరకు ఉంటుందని అధికారి తెలిపారు. ఈ తనిఖీల్లో అబ్కారీ శాఖ సీఐలు లతీఫ్, వెంకట్ రాం రెడ్డి, సర్వేశ్వర రావు, నాగేశ్వరరావు, రహిమున్నిసా, ఎస్ఐలు మురళి కృష్ణ, మురళి, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలే బీజేపీను గెలిపిస్తాయి

### -లక్ష్మీనగరం గ్రామంలో భాజపా పార్టీ కార్యాలయం ప్రారంభించిన కుంజా ధర్మారావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలే బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తాయని, భద్రాచలం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుంజా ధర్మారావు అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో భాజపా పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంజా ధర్మారావు మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గంలో ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, భారత ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం భాజపా ప్రభుత్వం అనేక సంక్షే పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లవల్లి శ్రీనివాస్‌కుమార్, నియోజకవర్గ కో.కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కణితి లక్ష్మి, జీ.నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శులు వసంతరావు, కే.త్రినాధరెడ్డి, తెల్లం చలపతి, కారం చిన్నయ్య, అపక శ్రీనివాస్, పూనెం ఏడుకొండలు, సోషల్ మీడియా కన్వీనర్ కాక రాంబాబు, కొర్సా కామయ్య, రాఘవయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## శ్రీవెంకటేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీవెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయానే అర్చక స్వామి ఆలయ తలుపులు తెరిచి సంప్రోక్షణ చేసి సుప్రబాతం, శ్రీస్వామి అమ్మవార్లకు అలంకరణ, బాలబోగ నివేదన కార్యక్రమాలు చేశారు. భక్తులు అష్టోత్తరాలతో స్వామి వారికి పుష్పార్చన చేశారు. ఆలయ అధ్యక్షుడు కురిచేటి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకుని తరించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ప్రచారం

చర్ల ప్రభాతవార్త:



భద్రాచలం నియోజకవర్గం చర్ల మండల పరిధిలోని కిష్టారం, బత్తినిపల్లి, బట్టీగూడెం, పెద్ద ముసిలేరు గ్రామాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ పొదెం వీరయ్యకి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజు త్వరలోనే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చర్ల జెడ్పీటీసీ ఇర్ప శాంత, నాయకులు చీమకుర్తి భద్రం, సుందరి సురేష్, యలకం నరేంద్ర, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కూడా ఓటు నమోదు చేసుకోవాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్‌వీఈఈపీ, సిస్టమాటిక్, ఓటర్, ఎడ్యుకేషన్, ఎలక్ట్రోల్, పార్టిసిపెంటేషన్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు సమాజంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రజలుందరూ కూడా ఓటు నమోదు చేసుకోవాలని, ఎస్‌వీఈఈపీ యొక్క ప్రధాన లక్ష్యం భారతదేశంలో నిజమైన భాగస్వాములు, అయి ప్రజాస్వామ్యాన్ని నిర్మించడం, అర్హులైన పౌరులందరినీ ఓటు వేయమని ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, మంచి ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని విద్యార్థులకు వివరించారు. బూర్గంపహాడ్



మండల ఎమ్మార్వో కే.రాజారావు మాట్లాడుతూ.. మన దేశ భవిష్యత్తు మన చేతుల్లో ఉందని, మంచి నేతలను ఎన్నుకుంటే మంచి జరుగుతుందని, చెడు నాయకులను ఎన్నుకుంటే చెడు జరుగుతుందని, ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, ఓటు హక్కును ఉపయోగించుకొని ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడంలో భాగ్యస్వాములు కావాలని, నాయకులు మభ్యపెట్టి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని, విద్యార్థులకు పలు అంశాలపైన పలు అంశాలపైన అవగాహన కల్పించారు. ఏజీఎంఓ సిహెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఓటు గొప్పతనాన్ని వివరించడం జరిగింది. సమాజంలో ఓటును సామాన్యులు వినియోగించుకుంటున్నారని, విద్యావంతులు ఓటును తిరసన్కరిస్తున్నారని, మనం ఓటును తీరస్కరించకూడదని, ప్రజల సమస్యను తీర్చని నాయకులను మాత్రమే తిరస్కరించాలని, ఓటు హక్కు వినియోగించుకోవాలని, మన ఓటును కులాలకు, మతాలకు, ప్రాంతాలకు సంబంధం లేకుండా ఓటు హక్కును వినియోగించుకొని, మంచి నాయకలును ఎన్నుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జి.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు ఎన్ఎస్ కుమార్, ముకుందం, లైబ్రరీ పద్మావతి, సాహితీ, నరేష్, జరీనా, భాను, రేష్మ, శ్రీలత, లక్ష్మి, దీపిక, నాన్ టిచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 05, నవంబర్ 2023 16 పేజీలు



4వ పేజీలో...

## జిల్లాలో 2వ రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం

**తుమ్మల, పొంగులేటి పక్షాన నామినేషన్లు దాఖలు**

ఖమ్మం,నవంబర్ 4, ప్రభాతవార్త : జిల్లాలోని 5నియోజకవర్గాలలో నామినేషన్ల పర్వం కొనసాగింది. 2వ రోజు



16వ పేజీలో...



## ప్రజా ఆశీర్వాద సభకు..
# ఏర్పాట్లు పూర్తి

**ప్రజలు భారీగా తరలిరావాలి**

**ఖమ్మంలో సైకోలు ఉన్నారు, త్వరలోనే వారికి పిచ్చి ఆసుపత్రి కటిస్తాం : మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త : నేడు ఖమ్మంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తైనట్లు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్న ఈ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో కొంతమంది సైకోలుగా మారి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



# గూడెం గులాబీ మయం

- సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం
- వేలాదిగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు
- 80 వేల మందిని తరలించేందుకు ప్రణాళికలు



కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త: జిల్లాలోని నేడు నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం ముస్తాబైంది. సీఎం సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ప్రసంగించే సభాస్థలితో పాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కేసీఆర్ రాకను పురస్కరించుకొని గులాబీ మయంగా మార్చారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కేసీఆర్‌కు స్వాగతం పలికే భారీ కటౌట్లతో పాటు ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు, తోరణాలతో నిండిపోయింది.

16వ పేజీలో...



4లో...

## కాళేశ్వరం వల్ల కేసీఆర్ కుటుంబానికే ప్రయోజనం

**పాత ప్రాజెక్టునే రీ డిజైన్**

**రూ. వేల కోట్లు దోచుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం**

**సీఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క**



16లో..

## ఎంత డబ్బైనా పంపి నన్ను, తుమ్మలను ఓడించాలని కేసీఆర్ చూస్తున్నారు

- కేసీఆర్ అహంకారానికి, అధికార మదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి

-పాలేరు భవిష్యత్ కోసం పొంగులేటిని గెలిపించండి : తుమ్మల నాగేశ్వరరావు

# మమ్మల్ని నమ్మండి ప్లీజ్



అశ్వారావుపేట-ప్రభాతవార్త : ఎన్నిక ముహూర్తం ముంచుకొస్తున్న కొద్దీ అశ్వారావుపేట బిఆర్ఎస్‌లో కొందరు పెద్దల పట్ల అగ్రజుడికి అంతగా నమ్మకం కుదరడంలేదనే ప్రచారం జాస్తిగా సాగుతున్నది. వీరంతా అనాదిగా మాజీ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు కు అనుంగు అనుచరులు కావడమే అందుకు కారణమా అంటే.,ఏమో ఇదీ నిజం కావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

4లో...

**పేట బిఆర్ఎస్‌లో కోవర్టుల భయం**

**ఆ పెద్దల శిబిరంపై ఎందుకంత అనుమానం**

**చక్కదిద్దుకోకుంటే నష్టమేనా**

# మమ్మల్ని నమ్మండి ప్లీజ్

### పేట బిఆర్ఎస్‌లో కోవర్టుల భయం
### ఆ పెద్దల శిబిరంపై ఎందుకంత అనుమానం
### చక్కదిద్దుకోకుంటే నష్టమేనా



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఎన్నిక ముహూర్తం ముంచుకొస్తున్న కొద్దీ అశ్వారావుపేట బిఆర్ఎస్‌లో కొందరు పెద్దల పట్ల అగ్రజుడికి అంతగా నమ్మకం కుదరడంలేదనే ప్రచారం జాస్తిగా సాగుతున్నది. వీరంతా అనాదిగా మాజీ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావుకు అనుంగు అనుచరులు కావడమే అందుకు కారణమా అంటే.,ఏమో ఇదీ నిజం కావచ్చునే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో కొద్దిరోజులుగా అధికార పార్టీలో ఈ అనారోగ్యకర వాతావరణం కారు డిక్కీకి సొట్ట పెట్టే దశకు చేరుకున్నది. ఓటర్లను పెద్దఎత్తున ప్రభావితం చేయగలిగే సత్తా ఉన్న ఈ పెద్దోళ్ళ శిబిరాన్ని ఇలా అనుమానించడం తగదంటూ ఇదే గ్రూపుల్లోని కొందరు ప్రముఖులు అక్కడా ఇక్కడా వాపోతున్నారు. మేమేం తప్పు చేశాం ? "అసలా మాటకొస్తే తొలినుంచీ మేమున్నది బిఆర్ఎస్‌లోనే కదా.,మీరే మాకన్నా పార్టీలో సబ్ జూనియర్స్" అంటూ నొసలు చిట్లిస్తున్నారట. "అట" మాటలెందుకుగానీ ఇది నిజమే. వీళ్ళ పట్ల మరెందుకో నమ్మకం కుదరడంలేదని అగ్రజుడి ఆంతరంగికులు లీకిలిస్తున్నారు. నిజానికి ఈ పెద్దోళ్ళ గ్రూపుకి ఒక రాజకీయ చరిత్ర ఉంది. వీరి వెనుకన పెద్దఎత్తున ప్రజలు నడుస్తారని చెప్తూ ఉండారు. ఎన్నికల్లో డబ్బులు పంచవమని వీరి చేతిలో కోట్లు పెట్టినా పైసా తేడా రాదు. అది ఖచ్చితం. పెద్దరికంగా ఉంటారు. పరువు ప్రతిష్ఠలకు పెట్టింది పేరు. మరి ఇన్ని క్వాలిఫికేషన్లున్న వీరికి ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచిస్తే ఏమీ తోచదు. అసలిది నిజమా లేక అబద్ధపు ప్రచారమా అనే అనుమానం కలుగుతున్నప్పటికీ, విశ్వసనీయ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం మాత్రం దీన్నిధృవీకరిస్తున్నది. నియోజకవర్గంలో ఈ అంశానికి చాలా ప్రాధాన్యత ఉన్నది. అబ్యర్థుల గెలుపోటములను నిర్దేశించే అంశమిది. లోలోపల ఏం జరుగుతున్నదో ఒక్కసారి చర్చిద్దాం.

**నమ్మకపోవడానికి కారణాలేమి ?**

తుమ్మల తరపున కోవర్టులనే పనికిమాలిన ప్రచారాన్ని ఎవడు మొదలెట్టాడో తెలియదు కానీ.,ఇదే పార్టీలో దావాలనంలా వ్యాపించింది. అనుమానపు భూతం అగ్రజుని మదిని తొలిచివేస్తున్నదని ధృవపదని సమాచారం. ఈ పరిస్థితికి మూలాన్ని అన్వేషిద్దాం. నిజానికి ఇప్పుడు కొత్తగా అనుమానపడేదేమీ కాదట. ఒకనాడు వీళ్ళని నమ్మితేకదా...ఇప్పుడు కొత్తగా అనుమానించేది అనే వాదన కూడా ఉన్నది. తుమ్మలకు నమ్మిన బంటులు కావడంతో సమస్య మరింత జఠిలమై ఉండవచ్చు. దీనికితోడు ఇందులో ధ్వజస్తంభాల మాదిరి పాతుకుపోయిన ఒకరిద్దరు రాజా ్యంగేతర శక్తు ్లు..,వీరుంటే ఎక్కడ తమ ఆటలు సాగవోనని కుట్రచేసి లేనిపోనివి నూరిపోస్తున్నారని కూడా అంటున్నారు. అవన్నీ "అట" మాటలే. దేనికీ ఆధారాలంటూ ఉండవు. ఐతే జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తున్నప్పుడు, ఆ పెద్దల గ్రూపులోని కొందరు పడుతున్న అవస్థను చూస్తున్నప్పుడు ఖచ్చితంగా లోపల ఏదో తేడా ఉన్నదని మాత్రం చెప్పడానికి సంకోచించనక్కర్లేదు. వీళ్ళని నమ్మే పరిస్థితి పూర్తిగా పోయిందంటున్నారు. ఇదే పాయింట్‌మీద అంతర మథనం జరుగుతున్నది. ఇందులోని ప్రముఖులు కొందరు ఇదే విషయమై ఈ శిబిరపు హెడ్ వద్ద తమ అసంతృప్తి వ్యక్త చేస్తున్నారు. మనకు ఇక్కడ విలువ లేదని, ఎంత అవమానపరచినా అన్నీ దాచుకుని ఉండాల్సిన ఖర్మ మనకేమిటని కూడా గోల పెడుతున్నట్లు తెలుస్తున్నది. మొన్నటి వినాయకపురం సమావేశపు సందర్భంలోనూ మనకిచ్చిన విలువేమిటో ఆలోచించుకుని భవిష్యత్తుని నిర్దేశించుకుందామని, కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన మరుక్షణం తుమ్మల తోనే ప్రయాణిద్దామని కూడా వీరి క్యాడర్ బల్లగుద్ది చెబుతున్నది. ఆ "హెడ్" వినకున్నా వారి అనుచరగణం మాత్రం టోకుగా కాంగ్రెస్ చెంతకు చేరడం ఖాయమంటున్నారు. మరి అగ్రజుడు తిరిగి పరిస్థితిని చక్కదిద్దుకుంటారో లేక "రాజ్యాంగేతర శక్తుల" భ్రమల్లోనే ఎన్నికలకు వెళతారో చెప్పాల్సింది భవిష్యత్తు మాత్రమే.




## జిల్లాలో 2వ రోజు నామినేషన్ల పర్వం

(మొదటి పేజీ తరువాయి..)

శనివారం 12నామినేషన్ల దాఖలైయ్యాయి. ఖమ్మంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొలిరోజు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒక నామినేషన్ దాఖలు చేయక, 2వ రోజు కూడా ఆయన తరుపున మరో సెట్‌ను ఆయన మద్దతు దారులు దాఖలు చేశారు. పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డివ ఆయన తరుపున శనివారం ఆయన మద్దతు దారులు ఒక నామినేషన్ సెట్‌ను దాఖలు చేశారు. ఖమ్మం నియోజకవర్గంలో 2వరోజు 3 నామినేషన్లు నమోదు కాగా వీటిల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున తుమ్మల నాగేశ్వరరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొంకిమల్ల సాయికుమార్, మరో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మార్కంపూడి శ్రీనివాసులు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. పాలేరు నియోజకవర్గంలో 2వ రోజు 4నామినేషన్లు సెట్లు దాఖలు కాగా వీటిల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పక్షాన రెండు నామినేషన్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా భైరవబొట్ల శ్రీనివాస్, షేక్ సిరాజ్‌దిన్ ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేశారు. మధిర నియోజకవర్గంలో 2వ రోజు 2నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీటిల్లో స్వతంత్ర అభ్యర్థిగా బొమ్మెర రామ్మూర్తి, బలవంతపు కళ్యాణ్‌కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున తమ నామినేషన్లు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. వైరా నియోజకవర్గంలో 2 నామినేషన్లు సెట్లు దాఖలు అయ్యాయి. ఇండిపెండెంట్ అభ్యర్థిగా వరస రాములు తమ నామినేషన్ పత్రాలను 2సెట్లు దాఖలు చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి సుమలత తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. మూత మీద ఖమ్మం జిల్లాలో 5నియోజకవర్గాల వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ఖాతా తెరిచాయి. ఈ నెల 10 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు వెసులుబాటు ఉంది. ఈ ప్రక్రియ మరింత జోరు అందుకునే అవకాశాలు ఉన్నాయి.

# కాళేశ్వరం వల్ల కేసీఆర్ కుటుంబానికే ప్రయోజనం





**ముదిగొండ,నవంబర్ 4, ప్రభాతవార్త ః**

కాళేశ్వరం ఇంజనీరింగ్ అద్భుతమని, ఇంజనీరింగ్ మార్వెల్ అని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వచ్చి చూడాలని బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పిందని ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ధనియాలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క అన్నారు. కాళేశ్వరం డిజైన్ సక్రమంగా లేదని, నిర్మాణంలో అవకతవకలతో జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ ముందుగానే చెప్పిందన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లుగానే కాళేశ్వరం ప్లానింగ్, డిజైనింగ్, మెయింటెనెన్స్ క్వాలిటీ లోపభూయిష్టంగా ఉందని నేషనల్ సేఫ్టీ డ్యామ్ అథార్టీ నివేదిక ఇవ్వడం నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు సరైంది. దాన్ని అలాగే కొనసాగిస్తే రాష్ట్రానికి మేలు జరిగిఉండేది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంజనీరింగ్ అధికారిగా డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు చెప్పిన వినకుండా వారి పనిని వారిని చేసుకోనివ్వని ఫలితమే కాళేశ్వరం కుంగుబాటు. సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఇష్టారీతిన డిజైనింగ్ చేసి ఇష్టమైన కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమిషన్ లు దండుకున్నారనా, రూ. 28వేల కోట్లతో పూర్తి అయ్యే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి రూ. లక్ష 25వేల కోట్లకు పెంచి తెలంగాణ ప్రజలను మోసం చేసిన దుష్టాంత ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. రీ డిజైన్ చేసి రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేదు. మేడిగడ్డ బ్యారేజీలో 15 నుండి 25మధ్యన పిల్లర్లు కుంగిపోవడం అత్యంత ప్రమాదకరంగా మారి బ్యారేజ్ పై రాకపోకలు నిలిపివేయాల్సి న పరిస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం. మేడిగడ్డ లో జరిగిన ప్రభుత్వ అక్రమాలు, అవినీతిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సందర్శించి ప్రపంచానికి చాటి చెప్పారు. కాళేశ్వరం రాష్ట్రానికి గుది బండగా మారుతుందని కాంగ్రెస్ చెబితే రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ మీద ఆరోపణలు చేశారు. మీడియాను వెళ్లనివ్వలేదు. వాస్తవాలు రానివ్వడం లేదు. పిల్లర్ కుంగుబాటుతో మొత్తం బ్యారేజీ ప్రమాదంలో పడనుంది. బ్యారేజీలో నీళ్ళు నింపితే ప్రమాదకరమని నేషనల్ సేఫ్టీ డ్యాం అథార్టీ అధికారులు నివేదికలో పొందుపరిచారు. అన్నారం సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా మేడిగడ్డ లాగా ప్రశ్నార్థకంగా మారింది. మేడిగడ్డ నిర్మాణ విషయంలో నేషనల్ సేఫ్టీ డ్యాం అథార్టీ అధికారులు 20 అంశాలపై వివరాలు కోరగా 11అంశాలను మాత్రమే ఇచ్చి మిగతా వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దాస్తున్నది. నేనే డిజైన్ చేస్తాను. కుర్చీ వేసుకొని కట్టిస్తానని గొప్పలకు పోయి హడావిడిగా కాళేశ్వరం నిర్మాణం చేసి రూ. లక్ష కోట్లు గోదావరిలో పోశారు. ఏలాంటి అర్హత ఉందని కేసీఆర్ ఇంజనీరింగ్ అధికారిగా ప్రాజెక్టుకు డిజైన్ చేశారు. కాంట్రాక్టర్లకు దోచిపెట్టి అందులోంచి కమిషన్లు దండుకోవడానికి సీఎం కేసీఆర్ కాళేశ్వరం రీ డిజైన్ చేశారు. 1965 దశకంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో నిర్మాణం చేసిన నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు అనేక వరదలు తట్టుకొని నేటికి చెక్కుచెదరలేదు. పట్టుమని 10రోజులు కాకముందే కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనమన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు ఈ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని, తెలంగాణ ప్రజలందరినీ తాకట్టు పెట్ట తీసుకువచ్చిన అప్పు గోదావరిలో పోశారు. ఇప్పుడు కాళేశ్వరం లేదు. నీళ్ళు లేవు.... జాతి సంపదతతో కట్టే ప్రాజెక్టులకు నిర్మాణ విషయంలో కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్‌లు ఇచ్చి పరోక్షంగా బీఆర్ఎస్‌తో కుమ్మక్కు అయ్యింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని మాట్లాడుతున్నటువంటి ప్రధానిమోడీ, అమిత్‌షాలు చర్యలు తీసుకోవడానికి ఎందుకు స్పందించడం లేదు. సెంట్రల్ విజిలెన్స్ కానీ, దర్యాప్తు సంస్థలతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తక్షణమే విచారణ చేయించాలి. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్రంతో కలిసి పోయినట్లుగా అర్థం చేసుకోవాలి. బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండు కలసి తెలంగాణ సంపదను దోచుకుంటున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టును అందరూ చూడడానికి పోలీసులు అనుమతి ఇవ్వాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం ఆపద్దర్మ ప్రభుత్వం మాత్రమే అధికారులు కూడా నీతి, న్యాయబద్ధంగా వ్యవహరించాలని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని గ్రహించి వారు విధులు వారు సక్రమంగా నిర్వహించాలని, కాళేశ్వరం కుంగుబాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాని నిర్మాణం చేసిన కాంట్రాక్టు సంస్థ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. సెంట్రల్ విజిలెన్స్ మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై వెంటనే స్పందించి బాధ్యతగా సమగ్ర విచారణ చేయాలని మేడిగడ్డ బ్యారేజ్ పనులు కాంట్రాక్టు సంస్థ ఎల్ అండ్ టి చేయకుండా మరొకరికి సబ్ కాంట్రాక్టు ఇచ్చిందా..? సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న సంస్థ ఏంటీ...? రీ రూటింగ్ చేశారా...? ఆ ఏజన్సీలో ఎవ్వరు వాటాదారులుగా ఉన్నారు...? అన్ని విషయాలపై విచారణ చేసి బయటపెట్టాలి. దేశ చరిత్రలో ఎక్కడ లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం గత 10సంవత్సరాలుగా రిటైర్‌మెంట్ అయినటువంటి ఇంజనీరింగ్ అధికారిని ఈఎన్సీగా కొనసాగించడం దుర్మార్గం. రిటైర్ అయిన అధికారిని 10సంవత్సరాలుగా ముఖ్యమైన బాధ్యతలు ఇచ్చి ప్రభుత్వానికి ఇప్పుడు అనుకూలంగా ప్రకటనలు చేయించడం సరికాదు. కాంగ్రెస్ చెప్పిన ప్రతి దానిని రాజకీయం అంటున్నారు. కానీ నేషనల్ సేఫ్టీ డ్యాం అథార్టీ అధికారులు ఇచ్చిన నివేదికపై ఇప్పుడు బీఆర్ఎస్ ఏం సమాధానం చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు

*ఎర్రుపాలెం,నవంబర్ 4, ప్రభాతవార్త :*

సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు అందవల్సిన సంక్షేమ పథకాలు, ఫలాలు అందుతాయని కాంగ్రెస్ యువ నాయకుడు, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్యవిక్రమాధిత్య శనివారం పేర్కొన్నారు. రామన్నపాలెం , ఇనగాలి, మెలుగుమాడు, సకునవీడు తదితర గ్రామాలలో కోట రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, తదితర నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీలోని 6గ్యారంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయానలి భట్టి విక్రమార్కకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అభ్యర్దించారు. గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం



పలికారు. విక్రమాధిత్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు అందవల్సిన సంక్షేమ ఫలాలు, పథకాలు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. గ్యాస్ సిలిండర్ రూ. 500లకే అందిస్తామని, ఇల్లు లేని వారికి రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, 200ల యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేదని, అత్యధిక మెజార్టీ మండలంలో కాంగ్రెస్ పార్ధీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, ఇనగాలి సర్పంచ్ వెంకటరెడ్డి, బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణరావు, బాబురావు, షేక్ ఇస్మాయిల్, షేక్ జానీభాష, దేవరకొండ శ్రీను, అనుమోలు కృష్ణారావు, వెజండ్ల సాయికుమార్, మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, శీలం ఉమామహేశ్వరి, జంగా ప్రసాద్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాయల మాంత్రికుడు సీఎం కేసీఆర్: భట్టి

## కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం..

*ముదిగొండ,నవంబర్ 4, ప్రభాతవార్త :*

మాయమాటలతో గత 10సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ కుటుంబ పరిపాలన నడుపుతూ తెలంగాణ సంపదను దోచుకుంటున్నారని శనివారం యడవల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎల్పీ నేత భట్టి



విక్రమార్క పేర్కొన్నారు. దొరల దోపిడీ పాలనకు ప్రజా పాలనకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలని మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క తెలిపారు. శాసన సభ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని ఎడవల్లి గ్రామం నుంచి శనివారం ఆయన ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడవల్లి గ్రామంలోని యోగానంద నర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం లక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాలగూడెం, కట్టకూరు, సీతారాంపురం, మాదాపురం గ్రామాలలో ప్రచార రథంపై తిరుగుతూ ప్రచారాలు నిర్వహించారు. ఆ తర్వాత ఆయా గ్రామాలలో మాట్లాడుతూ.... తెలంగాణలో సంపద ఉన్నా.... అది సరిగా పంపిణీ అవ్వడం లేదని ఈ ప్రాంత సంపద ఈ ప్రాంత ప్రజలే చెందాలని ఆలోచించి సోనియాగాంధీ నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, కానీ రాష్ట్ర సంపద కల్వకుంట్ల కుటుంబానికి చెందిందన్నారు. గత 9ఏళ్ళ పాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి...? లేదన్నారు. ప్రాజెక్టులు, పథకాల పేర్లతో లూటీ చేశారన్నారు. ఎన్నో కలలతో రాష్ట్రాన్ని తెచ్చుకుంటే ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో వారి భాగస్వాములు తెలంగాణ సంపాదన మొత్తం దొరల దోపిడీ చేశారన్నారు. ప్రజల కలలు నిజం కాకుండా కల్వకుంట్ల కుటుంబం అడ్డుగా నిలిచిందన్నారు. 5ఏళ్ళలో అధికారాన్ని అనుభవించడం తప్ప ప్రజలకు వాళ్ళు చేసింది ఏమీ లేదన్నారు. మండలంలో ఏ ఊరు పోయినా నాటి ప్రభుత్వంలో పొందిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు పించన్ లబ్దిదారులు, ఎంతో మంది కనపడతారని, నేడు ప్రజలకు వారు ఏం చేశారో చెప్పాలన్నారు. తన ఊర్లలో ఉండడం లేదని తమని విమర్శిస్తున్నారని, తననను ఈ



ప్రాంత ప్రజలు గెలిపించింది... తమ సమస్యలపై హైదరాబాదులో పోరాడేందుకే కానీ గల్లీలలో తిరగడానికి కాదన్నారు. మధిర నియోజకవర్గానికి ఒక స్దాయి ఉందని... ఒక్కడి నుంచి గెలిపచినవారు రాష్ట్ర స్దాయిలో తమ సత్తా చూపారన్నారు. కల్లాల దగ్గర కాటాలను ప్రారంభించే వారికి దళితబంధు గురించి ఏమి తెలుసునని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలకు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల ప్రచారం

*ఖమ్మం, నవంబర్3 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తమ్మల నాగేశ్వర రావుకు మద్దతుగా శనివారం ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణా రావు, ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు ప్రచారం నిర్వహించారు.

రాపర్తినగర్-2లోని బిసి కాలనీ, వివేకనందకాలనీలోని ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన ఆరు పథకాలతో కూడిన బ్రోచర్‌ను వివరిస్తూ కాంగ్రెస్‌పార్టీకి, అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు ఎందుకు ఓటువేయాలో వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చింది కనుక ఆమెకు గిఫ్ట్‌గా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. పట్టణంలోని అరవై డివిజన్‌ల వారీగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణా ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రచారం





నిర్వహిస్తుందన్నారు. అవసరమైన ప్రచార సామగ్రితో ప్రజలవద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తామన్నారు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో గ్యాస్ 500 రూపాయలకు , మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతు బంధు 15 వేల రూపాయలకు పెంచడం, పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఆర్థిక సాయం, పెన్షన్ల నాలుగు వేలకు పెంచడం, రైతురుణమాఫీ రెండు లక్షల వరకు చేయడం, నిరుద్యోగులకు వెంటనే రెండు లక్షల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవడం వంటి పథకాలతో ప్రతి ఓటరును కలుసుకొని కాంగ్రెస్‌ను రాష్ట్రంలో గెలిపించి సోనియాగాంధీకి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, షేక్ మస్తాన్, కామ ప్రభాకర్ , బట్టు రాజేందర్, చ దాసరి శ్రీనివాస్, ప్రణయ్ నరసింహారావు, నాగుల మీరా, సాయి తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సు



*బోనకల్, నవంబర్ 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ బి. సీతారాములు ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాదారులకు శనివారంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలకు జీవన జ్యోతి, సురక్ష, ప్రమాద బీమా ఇన్సురెన్సులు, అటల్ ఫంక్షన్ యోజన పథకాలపై అవగాహన కల్పిస్తూ, రైతు రుణాలు సంవత్సరం ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాదారులు, డ్వాక్రా మహిళలు తమ అప్పులు, పొదుపులు, గ్రామ బ్యాంక్‌మిత్రల దగనగర డబ్బులను బ్యాంకులో వేసుకోచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్రలు చిలుక వరమ్మ, పొట్లకాయల వెంకట రమణ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ప్రజలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో బీఆర్ఎస్ ప్రచార రథం ప్రారంభం

*ఎర్రుపాలెం,నవంబర్ 4, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండల కేంద్రంలోని మధిర నియోజకవర్గ అభ్యర్ది లింగాల కమల్‌రాజు గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొరకు మండలానికి వచ్చిన ప్రచార రథాన్ని మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం ఎర్రుపాలెంలోని ఇంటింటికి టీఆర్ఎస్ కార్యక్రమాన్ని మధిర వ్యవసాయ మార్కెట్ చావా రామకృష్ణ ప్రారంభించారు. కమల్‌రాజు గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్ళి కారు గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటును ప్రజలందరికి అందుబాటులో ఉండే లింగాల కమల్‌రాజుకి వెయవల్సిందిగా ఓటర్లను అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల జడ్పీటీసీ శీలం కవిత, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు మొగిలి అప్పారావు, స్దానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్‌అలి, కత్తులు కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబు షా, పెద్దలు గుర్రాల పుల్లారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్‌రావు, దేవరకొండ రవి, దేవరకొండ ప్రభాకర్‌రావు, నుంద్రు రవి, మహిళా మండలి కార్యదర్శి తుమ్మంద్ర సరోజిని, షేక్ బిస్మిల్లా, రాజు, శ్రీనివాసరావు, కలపాల ప్రవీణ్, కృష్ణ, తోటపల్లి బాలరాజు, బుడిగల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

## పినపాకలో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :*

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మూడో సారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో శనివారం పీవీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికీ ప్రచారం ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, వర్మ, కాపా శివాజీ, బానోతు కృష్ణ, కీసర శ్రీనివాసరెడ్డి, కలగూర శంకర్, సీహెచ్ అశోక్ పాల్గొన్నారు.




# టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశం

కొత్తగూడెం, నవంబర్ 4 - (ప్రభాతవార్త): సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా జనరల్ బాడీ సమావేశం రామవరంలోని కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన శనివారం రాత్రి ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్, ఎమ్మెల్యేనయ వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య, జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కోనేరు సత్యనారాయణ, జేవీఎస్ చౌదరిలు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టిన సీఎం కేసీఆర్‌ని మూడవసారి ముఖ్యమంత్రిగా చేయడానికి వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ కొత్తగూడెంలో ఆదివారం జరగనున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో కార్మికులకు కారుణ్య నియామకాలు, కార్మికుల ఇళ్లకు ఏసీ సౌకర్యం, వన్ పర్సెంట్ కరెంట్ బిల్లుల రద్దు, తెలంగాణ ఇంక్రిమెంట్ తదితర డిమాండ్లను సాధించి పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గోపు కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిని, తెలంగాణ, కేసీఆర్ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

కొత్తగూడెం, నవంబర్ 4 - (ప్రభాతవార్త): సింగరేణి సంస్థ, తెలంగాణ, కేసీఆర్ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రామవరంలోని టీబీజీకేఎస్ ఏరియా కార్యాలయంలో జరిగిన టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్‌సభలో కేవలం ఇదనదరు సభ్యులతో తెలంగాణను సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. 24 గంటలు కరెంట్, నీళ్ల ఉచితంగా అందించడం అసామాన్యమైందని, కొత్తగూడెం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను దిగ్విజయం చేయాలని కోరారు. సంస్థను, పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాలు తెలంగాణ రాష్ట్రాన్ని, మహానేత కేసీఆర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై



ఉందన్నారు. కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు తిప్పికొడుతూ మహోద్యమాన్ని నడిపి కేవలం ఇద్దరు ఎంపీలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయులు కేసీఆర్ అని కొనియాడారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కోనేరు సత్యనారాయణ, జేవీఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతోనే మేలు

**-అభివృద్ధికి ఆకర్షితులై 150 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :



అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, సామాన్యులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతోనే మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీలోని బాపనకుంట, శివలింగాపురం, శేషగిరినగర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయా గ్రామాల నుండి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 150 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కార్యకర్తలతో జలగం భేటీ

కొత్తగూడెం, నవంబర్ 4 - (ప్రభాతవార్త): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు సోమవారం నాడు అనుచరులు, ముఖ్య కార్యకర్తలతో భేటీ కానున్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, అనుచరులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పార్టీ నుండి 150 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**-ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



బూర్గం పహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీ లోని శ్రీరాంపురం ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 150 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపగడపకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏదో ఒక సంక్షేమం వారి గడపకు వచ్చిందని, ప్రజలందరికీ గుండె నిండా గులాబీ జెండా ఉన్నదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నదని, అందులో భాగంగా ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా పాలన అందించడం జరుగుతుందన్నారు. 24 గంటల విద్యుత్‌తో పాటు రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ ప్రజలు అడగకముందే ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌వైపే ఉన్నారని ఆయన అన్నారు.

# కూనంనేని గెలుపే లక్ష్యంగా ప్రచారంలో భాగస్వాములవుతాం

**- కొత్తగూడెం మున్సిపల్ సీపీఐ పక్ష కౌన్సిలర్లు**

కొత్తగూడెం, నవంబర్ 4 - (ప్రభాతవార్త): కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం ప్రచార బాధ్యతలు స్వీకరించి విస్తృతంగా ప్రచారంలో భాగస్వాములవుతామని కొత్తగూడెం మున్సిపల్ సీపీఐ పక్ష కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఐ పక్షాన గెలిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రజల పక్షమే వహిస్తారని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజా పోరాటాలను విస్మరించే ప్రసక్తే ఉండదన్నారు. ఇటీవల మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు ప్రచారాలను, ప్రసారాలను ప్రజలు నమ్మవదనని, ప్రజల కోసం పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ, ఎర్రజెండా వదిలేది లేదన్నారు. సీపీఐ పక్షాన గెలిచిన మరి కొందరు కౌన్సిలర్లు వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసేందుకు, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తారని అన్నారు. డబ్బు సంచులతో వస్తున్న వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల కోసం పనిచేసే ఎర్రజెండా అభ్యర్థి కూనంనేనిని గెలిపించుకొని చట్టసభకు పంపాలని ప్రజలను కోరారు.



# ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామంలో కేంద్ర బృందం (ఐసీఎంఆర్) పర్యటన

**-గొత్తికోయ గ్రామంలో రక్తనమూనాలను పరిశీలించిన ఐసీఎంఆర్ బృందం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామాన్ని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (ఐసీఎంఆర్) కేంద్ర బృందం శనివారం సందర్శించి రాపిడ్ డయాగ్నస్టిక్స్ టెస్టులను నిర్వహించారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టులను నిర్వహించారు. సుమారు 80 మంది ప్రజలకు రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. అందులో ఎవరికి మలేరియా పాల్ట్ లేనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రజలకు మలేరియాపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమ తెరలను వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న గద్దమడుగు గ్రామంలో పర్యటించిన ఐసీఎంఆర్ బృందంలో ఢిల్లీకు చెందిన ప్రతినిధులు మనీష్‌కుమార్, పాన్‌దేవబట్ నరేంద్రచంద్రమున్సీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి హనుమంత్, హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, ఆశావర్కర్లు, సుభద్ర, ఉమా రాణి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బదావత్ రాజు దశదినకర్మలకు హాజరైన మాలమహానాడు నాయకులు

చుంచుపల్లి, నవంబర్ 4 - ప్రభాతవార్త:



మండలంలోని రుద్రంపూర్ ఉమ్మడి పంచాయతీ మాజీ సర్పంచ్ స్వర్గీయ బదావత్ సోనా భర్త బదావత్ రాజు దశదిన కర్మలకు జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ శనివారం హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడు ప్రేమ్‌తో మాట్లాడారు. ఆయన వెంట సోను, కార్తీక్, సాయి, బాలు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉపకులాల అభ్యున్నతి సాధ్యం

పాల్వంచ, నవంబర్ 4 - ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ, ఉపకులాల అభివృద్ధి సాధ్యమని కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి వంగూరి ఆనందరావు మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి సోమయ్యలు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని గాంధీనగర్‌లో ఆ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రిజర్వేషన్ పలాలను జనాభా ప్రాతిపదికన ఎస్సీలోని అన్ని కులాలకు పంచాలన్నదే ఎంఆర్‌పీఎస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాల వెంకటేశ్వర్లు, వంగూరి రాంమూర్తి, కేసుపాక నాగరాజు, కటుకూరి శేఖర్‌బాబు, కొత్తపల్లి శ్రీను, గంగపురి శ్రీను, కేసుపాక నగేష్, కొత్తపల్లి రవికుమార్, జర్పుల రాధ, మారెపోగు రాధ, శకుంతల పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి : ఉద్యమకారులు

కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేద్దామని ఉద్యమకారుల సంఘం నాయకుడు మోరె భాస్కర్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా సీఎంగా పరిపాలన చేసిన కేసీఆర్ అద్భుతమైన పాలనతో సంక్షేమ ఫలాలను ఈ రాష్ట్ర ప్రజలకు అందజేయడంలో దేశమే అబ్బురపోయే విధంగా చేసిన సంగతి మనందరికీ తెలుసునని అన్నారు. ఊరూవాడా అంతా తరలివచ్చి కేసీఆర్‌ను ఆశీర్వదించి మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాజుగౌడ్, తొగరు రాజశేఖర్, హుస్సేన్, ఇమ్రాన్, గుంపుల మ హేష్ సాంబ పూర్ణ, బుద్ది మధుసూధన్, ఎండీ యూసుఫ్, కలకోటి ఐలయ్య, సంగం రాంప్రసాద్, దిండి రామన్, రెడ్డి బ్రదర్స్, కుక్కల శివ ఉన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థి వనమాను గెలిపించాలి: వెంకట్రావ్

కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త:



వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని పీవీకే 5 గని కార్మికులను ఉద్దేశించి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ విజ్ఞపినత చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ కార్మికులపై ప్రేమతో కారుణ్య నియామకాల పేరుతో తండ్రీ కొడుకుల ఉద్యోగాలను పునరుద్దరించారని అన్నారు. కార్మికుల ఇండ్లకు ఏసీ సౌకర్యం, వన్ పర్సెంట్ కరెంట్ బిల్లుల రద్దు లాంటి అనేక హక్కులను కల్పించారని, కనుక కేసీఆర్‌కు మూడోసారి అవకాశం కల్పించి సీఎంగా గెలిపించేందుకు కొత్తగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజాక్, కాపు కృష్ణ, కూసన వీరభద్రం, రాజేశ్వరరావు, చిలక రాజయ్య, గౌస్, నాగేశ్వరరావు, శంకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కరాటేలో పాల్వంచ శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

పాల్వంచ, నవంబర్ 4 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల 5వ తరగతి విద్యార్థి కనకముల్లు అఖిల్ ప్రతిభ కనపర్చారు. కేశవ కరాటే అకాడమీ నిర్వహించిన 3వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో కటా విభాగంలో ప్రథమ బహుమతిని సాధించాడు. ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని సాధించాడు. సదరు విద్యార్థిని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, కో ఆర్డినేటర్ వెంకట్, నాగబాబు, వర్ధిని, శిరీషలు అభినందించారు.

## ప్రసారంలో కారుజోరు స్పీడు ఎంపీపీ

ఆళ్లపల్లి నవంబర్ 04 ప్రభాతవార్త:

తెలంగాణ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ముందస్తుగానే మండలంలో ఎంపీపీ కొంద్రుమంజుభార్గవి ప్రసారంలో బిఆర్ఎస్ కారుజోరు స్పీడు గ్రామాలలో వేగంగా పెరుగుతుంది. శనివారం అనంతోగు గ్రామ పంచాయితీలో జిన్నెలగూడెం, తిర్లాపురం గ్రామాలల్లో కొంద్రు మంజుభార్గవి ఆద్వర్యంలో యువత యువకులు అత్యాదికంగా పాల్గొని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పెట్టిన మ్యానిఫోస్ట్‌లో పథకాలను తెలియజేస్తు ఎమ్మెల్యే రేగకాంతారావు చేసిన అబివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తు ఎమ్మెల్యే రేగకాంతారావుని గెలిపించాలని ముమ్మరంగా ప్రసారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉపాద్యక్షుడు ఊకే బద్రం ప్రసాద్, రఘు, రమేష్, రవి సంతోష్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.






## నామినేషన్ దాఖలు చేసిన బీఎస్పీ అభ్యర్థి కామేష్

కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ శనివారం తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఆర్డీవో శిరీషకు సేమర్పించారు. నియోజకవర్గం జనరల్ స్థానం అయినప్పటికీ దళిత సామాజిక వర్గానికి చెందిన కామేష్ వైపుకే అధిష్టానం మొగ్గు చూపిందని స్థానిక సమస్యలపై అధికార పార్టీ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలపై నిరంతరం గళం వినిపిసూనత పోరాటాలు చేస్తున్నందుకు గాను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తొలి జాబితాలోనే టికెట్ ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, గంధం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, న్యాయవాది అంబటి రమేష్, గుడివాడ రాజేందర్‌లు పాల్గొన్నారు.

## క్యాట్ ప్రతిభ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, నవంబర్ 4 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ మొదటి లెవల్ ఫలితాల్లో విజయఢంకా మోగించారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను జరిగిన క్యాట్ మొదటి లెవల్ ప్రతిభ పరీక్షలో 63 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనపర్చి రెండవ లెవల్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆరినడనేటర్ వెంకట్, నాగబాబు, వర్ధిని, శిరీష పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతికి మాలమహానాడు సంతాపం

కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త:

రామవరం మాలమహానాడు నాయకుడు అల్లకొండ శ్రీనివాస్ మృతి యూనియన్‌కు తీరని లోటని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. రామవరంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీఎన్ మూర్తి, దాసరి అశోక్, బడుగు భాస్కర్, గురుమూర్తి, విజయ్, సాయి, తేజ తదితరులు ఉన్నారు.





## ప్రజా ఆశీర్వాద సభను దిగ్విజయం చేయండి

### - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

పాల్వంచ, నవంబర్ 4 – (ప్రభాతవార్త): మహనేత కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగిందని, జరుగుతుందని, ప్రజా ఆశీర్వాద సభకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దిగ్విజయం చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పాల్వం చలోని బంజారా భవన్‌లో జరిగిన సమావేశానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన మాట్లాడుతూ... కేసీఆర్‌కు గిరిజనులు, ఆదివాసీలంటే ప్రత్యేక గౌరవాభి మానాలు న్యాయని, అంత్యంత ఖరీదైన బంజారా హిల్స్‌లో సేవాలాల్, కొమరంభీం భవనాలు కట్టించిన మహనేత కేసీఆర్ అని గుర్తు చేశారు. బంజారా సంఘం, బీఆర్ఎస్ నాయకులు భూక్యా వందా నాయక్ (చంద్రశేఖర్) అధ్యక్షతన జరిగిన జయంతోత్స వాలకు, తీజ్ పండు గలకు తాను హాజరవుతుంటానని చెప్పారు. నేడు జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కుటుంబ సభ్యులతో తరలి రావా లని కోరారు. ఈ కార్యక్రమంలో హరిచంద్ర నాయక్, కొర్రా రాములు, అజ్మీరా బాబు నాయక్, బదావత్ శాంతి, అజ్మీరా హీరాలాల్ పాల్గొన్నారు.

# నిరంతర పర్యవేక్షణతో పెయిడ్ న్యూస్ గుర్తించాలి

### - ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్‌కుమార్ పాల్



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 – (ప్రభాతవార్త): నిరంతర పర్యవేక్షణతో పెయిడ్ న్యూస్ గుర్తించాలని ఎన్నికల పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఎంసీఎంసీ కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీరోజు వివిధ దినపత్రికలు, శాటిలైట్ ఛానల్స్, కేబుల్, సిటీ కేబుల్ సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ప్రచారాలకు సంబంధించి నిరంతర పరిశీలన చేయాలని అన్నారు. గుర్తించిన పెయిడ్ న్యూస్‌లపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అభ్యర్థులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పెయిడ్ న్యూస్, ప్రకటనలపై నిరంతర పటిష్ట పరిశీలన చేయాలన్నారు. సీ విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారాలు, ఎస్ఎస్, ఎఫ్ఎస్‌టీ టీములు పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘ నియమావళి మేరకు పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలు వరకు ఖర్చు చేసేందుకు అవకాశం ఉన్నందున తప్పని సరిగా ప్రత్యేకంగా ప్రారంభించిన బ్యాంకు ఖాతా నుంచి చెల్లింపులు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఎంసీ నోడల్ అధికారి, డీపీఆర్వో శ్రీనివాసరావు, వ్యయ నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావులు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా జడ్జిలుగా నలుగురు నియామకం

కొత్తగూడెం లీగల్, నవంబర్ 4 – (ప్రభాతవార్త):









తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ మాజీ సభ్యుడు డీవీ నాగేశ్వరరావు (నగేష్) జిల్లా జడ్జిగా పదోన్నతి పొందడం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ మాట్లాడు తూ... డీవీ నాగేశ్వరరావు హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ పదోన్నతి పొందినట్లు చెప్పారు. అదే విధంగా కొత్తగూడెం అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ, ఖమ్మం బార్ అసోసియేషన్ మాజీ సభ్యుడు మురళీమోహన్ భువనగిరి సీనియర్ సివిల్ జడ్జిగా, మందా వెంకటేశ్వరరావు వరంగల్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ పదోన్నతి పొందారు. వారందరికీ బార్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. మన రాష్ట్రంలో 15 మంది సీనియర్ సివిల్ జడ్జిలను జిల్లా జడ్జిలుగా ప్రమోట్ చేసినట్లు ఆయన తెలిపారు.



## రెండురోజుల్లో పది నామినేషన్లు దాఖలు

### - ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ : కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 – (ప్రభాతవార్త): జిల్లాలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై రెండు రోజుల్లో పది నామినేషన్లు దాఖలైనట్లు కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఆదివారం నాడు ప్రభుత్వ సెలవు అయినందున నామినేషన్లు స్వీకరించబడవని చెప్పారు. మరలా 6వ తేదీ సోమవారం నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. తొలిరోజు 3 నామినేషన్లు దాఖలు కాగా రెండవ రోజు పినపాకలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి కోరం కనకయ్య, భూక్యా మంగీలాల్, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి అవుతుపల్లి రామలింగేశ్వరరావు, అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం నుంచి స్వతంత్ర అభ్యర్థి పంద్రా హేమసుందర్‌లు మొత్తం ఏడుగురు నామినేషన్లు దాఖలు చేశారు.



## అభ్యర్థుల ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి

### - నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు
### - ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 – (ప్రభాతవార్త): అభ్యర్థులఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్‌కుమార్ పాల్ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గాల వ్యయ, ఎంసీఎంసీ, ఆబ్కారీ, ఆదాయపు పన్ను శాఖ, ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదులు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీములు, వీడియో సర్వేలైన్స్, వీడియో పరిశీలన టీము, అకౌంటింగ్ టీము సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో సమర్ధవంతంగా తమ తమ బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని అన్నారు. ఎన్నికల వ్యయ ఖర్చులు పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన టీముల విధుల నిర్వహణ పర్యవేక్షణ బావుందని జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో టీములు బాగా చేస్తున్నాయని కితాబిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్లన్నింటిని వీడియో సర్వేలైన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోలను పరిశీలించి వివరాలను అకౌంటెంట్ సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అనుమతి తీసుకున్న వాహనాల కంటే ఎక్కువ ఉపయోగించినా ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించరాదని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోసల్ మీడియాలో ఎన్నికల ప్రకటనలు, జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అధికారి, పోలీస్ సిబ్బంది ఉండాలని అన్నారు. సమస్యాత్మక ఇల్లెందు, కొత్తగూడెం సెన్సిటీవ్ నియోజకవర్గాలైనందున అదనపు ఏఈవోలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంసీఎంసీ నోడల్ అధికారి రుక్మిణి, ఆబ్కారీ అధికారి జానయ్య, ఆదాయపు పన్ను నోడల్ అధికారి సింధు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన వ్యయ పరిశీలకులు



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 – (ప్రభాతవార్త): జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆలతో ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్, అజయ్‌లాల్ చంద్ శనివారం ఐడీవోసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వ్యయ పరిశీలకులకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాల లెక్కలు, నమోదుకు సహాయ వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలైన్స్ టీములు, ఎన్నికల నియమావళి అమలుకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఉన్నాయని, వాటిలో పినపాక, భద్రాచలంకు అజయ్ లాల్‌చంద్, కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేటకు సంజీబ్‌కుమార్ పాల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నియమించినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించినట్లు చెప్పారు. అభ్యర్థులు, ఆయాపార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పినపాక ఆర్వో ప్రతీక్‌జైన్, వ్యయ నియంత్రణ నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఒక ఆయుధం



కొత్తగూడెం, నవంబర్ 4 – (ప్రభాతవార్త): ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఆయుధం అని, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాకారులతో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్వో శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఓటుహక్కు వినియోగంపై కళాజాత బృందాలు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో కళారూపాల ద్వారా ఓటుహక్కు వినియోగం ఓటు వేసే సమయం గురించి ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎన్నికల అధికారి త్రినాథ్ బాబు పాల్గొని ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ ఉంటుందని చెప్పారు. ఓటర్లు ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, కుమారి, పమ్మి రవి, గోవింద, గురవయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అరాచక పరిపాలన జరిగిందో, అభివృద్ధి జరిగిందో మీ స్వీయ అనుభవంలోనే ఉంది

**-మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో అరాచక పరిపాలన జరిగింది అంటూ కాంగ్రెస్ అభ్యర్థి వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని, ఇక్కడ అరాచకం జరిగిందో, అభివృద్ధి జరిగిందో మీ స్వీయ అనుభవంలోనే ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 53వ డివిజన్ నందు బెల్లం సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో ఎం జరిగిందో చెప్పడానికి అసలు ఈ పెద్ద మనిషి ఖమ్మంలో ఏనాడైన ఉంటే కదా తెలిసేది అని, గడచిన ఆయన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో గెలిచిన ఇక్కడ లేదని, ఓడినా ఇక్కడ లేదని, ఉంటే హైదరాబాద్ లేదంటే సత్తుపల్లి అని, నేటి వరకు మా కుటుంబం ప్రజల వద్ద ఏమి ఆశించి రాజకీయం చేయలేదని, ప్రజా జీవవితంలో ఓడినా ఇక్కడే ఉన్నాం, గెలిచినా ఇక్కడే ఉన్నామని, 40 సంవత్సరాల మీ రాజకీయ జీవితం అని గర్వంగా చెప్పున్నారు కదా, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు ఇన్నేళ్ల గడచిన ఇంకా జిల్లా రంగాల్లో వెనుకబాటు తనంలో ఎందుకు ఉందని, అంటే మీరు ఈ జిల్లాకు ఏమి చేయలేదు అని ఒప్పుకుంటున్నారా అని, ఎందుకు పనికిమాలిన మాటలు చెప్పు ప్రజలు మోసం చేసి అధికారాన్ని దక్కించుకావడానికే కదా అని ప్రశ్నించారు. ఇక్కడ మా కుటుంబం మమత ఆసుపత్రిని స్థాపించి మమతను జనతాగా మార్చి లక్షల మంది పేద ప్రజల ఆరోగన్యం కోసం నిలబడిన విషయం జిల్లా ప్రజలకు తెలుసని, ఇక్కడ గతంలో నా చేతుల్లో ఓడిపోయి మూలకు కూర్చున్న నిన్ను మంత్రిని చేసింది కేసీఆర్ అని, ఆ మాత్రం జ్ఞానం లేకుండా వారికి కూడా వెన్ను పోటు పొడిచి నేడు దర్జాగా కాంగ్రెస్ నుండి మళ్ళీ పోటీకి దిగావు అని అన్నారు. ఖమ్మం ప్రజలు వెళ్లగొడితే పాలేరు పోయావు అని, అక్కడ కూడా వెళ్లగొట్టారని, మళ్ళీ ఇక్కడకు చేరుకున్నావు అని, కేవలం పదవి మీద వ్యామోహం తప్ప మీ 40 ఏళ్ల చరిత్రలో ఏనాడైనా ప్రజా సమస్యల పైన పోరాడిన సందర్భాలు ఉన్నాయా, అసలు జై తెలంగాణ అన్నావా, అన్న వాళ్ళను జైల్‌కు పంపించావు అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మీకు ఏం తక్కువ చేసిందని, ఎం పదవులు ఇవ్వలేదని, మీకు వచ్చిన అన్ని అవకాశాలు వేరే వాళ్లకు రాలేదని, 2018 ఎన్నికల్లో ఇక్కడ కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ పెట్టిన నాడు చెప్పారు ఇక్కడ పువ్వాడ అజయ్‌ని గెలిపిస్తే పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాడని అన్నారు. నాకు కేటీఆర్ ఎంతో అజయ్ కూడా అంతే అని చెప్పారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆదరణ చూసి తట్టుకోలేక విచక్షణ కోల్పోయి ఆరోపణలు చేస్తున్నావు అని, ఏదో ఏదో మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, బొడెపుడి వీరయ్య బాబు, అవిరినేని శేషయ్య, ఆళ్ళ సాంబశివరావు, పొట్ల శ్రీకాంత్, బత్తుల మురళీ, తాళ్లూరి దిలీప్ చౌదరి, గుప్తా, మేకల సుగుణ రావు, మేదరమెట్ల స్వరూపరాణి పాల్గొన్నారు.






## ఎస్‌బిఐటీలో ప్రాంగణ నియామకాలు

**ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 4, ప్రభాతవార్త :**

ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో కోలాబరా కంపెనీ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుండి 27మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. 2దఫాలుగా జరిగిన ఈ ఎంపికలలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆర్థిక మాంద్యం తీవ్రంగా ఉన్న ఈ తరుణంలో కూడా తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం చాలా గర్వంగా ఉందని అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతికతను గుర్తించి విద్యార్థులకు తగు శిక్షణను ఇప్పించి వారిని సాఫ్టెవేర్ పరిశ్రమకు సిద్ధంగా తీర్చిదిద్దుటకు తమ కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి తెలిపారు. తమ కళాశాల నుండి మొదటి విడతలోనే 27మంది విద్యార్థులు ఎంపిక అవడం మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిని ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలాబరా సంస్థ ప్రతినిధి సోనుత్యాగి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ అమిత్‌బిందాజ్, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా॥ ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జె రవీంద్రబాబు, డా॥ ఎన్ శ్రీనివాసరావు, టీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన పొదిల నాగరాజు

**-కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

మ్మం నగరం 9వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు పొదిల నాగరాజుతో పాటు వారి అనుచరులు బీజేపీ పార్టీకి రాజీనా మా చేసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాగరాజు గతంలో బీజేపీ పార్టీ తరపున కార్పొరేటర్‌గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఖమ్మం నగరంలో అజయ్‌కుమార్ చేసిన అభివృద్ధి ఖమ్మం చరిత్రలో నిలిచిపోతుందని నాగరాజు అన్నారు. కేవలం నాలుగేళ్లలో గొంగళిపురుగులా ఉన్న ఖమ్మం నగరాన్ని సీతాకోక చిలుకలా మార్చిన పువ్వాడ అజయ్‌కుమార్ విజయంను కాంక్షిస్తూ తాను బీఆర్ఎస్‌లో చేరానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అజయ్ ఇక్కడ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ కురాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 27వ డివిజన్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం 27వ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు, డివిజన్ నాయకుడు వల్లూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి సంతోష్, రాగవయ్య, సాంబశివరావు, వీరు, గోపి, రామకృష్ణ, గణేష్, రమణ, అభి, పండు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు కోసం పని చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగు శ్రీను, పల్లి ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి నామినేషన్

**పొంగులేటి తరుపున పత్రాలు దాఖలు చేసిన సోదరుడు ప్రసాద్ రెడ్డి**

**ఖమ్మం రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త**

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరుపున ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరికి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు బైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడిత్యా పెట్రామ్ నాయక్ ఉన్నారు.

**9న శ్రీను దాఖలు.. రాబోయేది భారీ విజయయం**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరుపున నామినేషన్ దాఖలు చేశాక ప్రసాద్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. పాలేరు ప్రజలు శీనన్నను భారీ మెజార్టీతో గెలిపించు కోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9న పొంగులేటి శీనన్న పాలేరు ఎన్నికల కార్యాలయానికి వచ్చిస్వయంగానామినేషన్ దాఖలు చేస్తారని అన్నారు.

# పాలేరు ప్రజలకే నా జీవితం అంకితం



**ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**

**ఖమ్మం రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త**

పాలేరు ప్రజలకే తన జీవితం అంకితమని బిఆర్ఎస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మంలోని సాయి గణేష్ నగర్‌లోని కందాళ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఎన్ని జగన్నాటకాలు ఆడినా తన ప్రజలను నుంచి విడదీయలేరి, నమ్ముకున్న వారి కోసం శ్రమించడం తన నైజమని, నమ్మిన వాళ్లను వదిలి రాజకీయ అవసరాలకు వెళ్లడం ప్రత్యర్థుల నైజమన్నారు. ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తన 25 ఏండ్ల రాజకీయ చరిత్రలో కందాళ వంటి మంచి మనసున్న నాయకుడిని చూడలేదన్నారు. ఆయన అజాత శత్రువు అని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కందాళ తమ ఎమ్మెల్యే అని చెప్పుకునేందుకు పాలేరు గర్వ పడుతుందన్నారు. మట్టిని ముట్టుకుంటే ఇక్కడ బిడ్డలు కాలేరని ఆనాడే కందాళ చెప్పారన్నారు. నమ్మక ద్రోహులు ఒక వైపు , నమ్ముకున్న వారికి జీవితం అంకితం చేసిన నాయకుడు ఒక వైపు ఉన్నాడన్నారు. వలస వాదులకు అవకాశ రాజకీయ నాయకులకు పాలేరు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు.




# భారీ మెజార్టీతో గెలవబోతున్నాం

**-పినపాక కాంగ్రెస్ అభ్యర్థి పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :

ఈ నెల 30 జరగనున్న తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలవబోతున్నామని ఆ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గట్టి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పాయం తన గెలుపుపై గట్టి భరోసాతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆర్భాటం లేకుండా ముఖ్య అనుచరులతో నామినేషన్ దాఖలు చేసిన ఆయన అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడారు. ఈ దఫా జరగనున్న తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా పినపాక నియోజకవర్గంలో



ప్రభుత్వ వ్యతిరేక ఓటుతోపాటు, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలతో భారీ మెజార్టీ దక్కించుకోబోతుందన్నారు. 10 యేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలం అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఆరోపించారు. పథకాలు పక్కదారి పట్టి నాయకుల జేబులు నింపాయన్నారు. నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ సరైన భరోసా కల్పించలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి వర్గానికి ప్రయోజనాలు అందించే వినూత్న పథకాలు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుకు బీజాలు వేస్తున్నాయని అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన పాయం వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత సామా శ్రీనివాసరెడ్డితోపాటు నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ ఆశావహులుగా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించిన పొలెబోయిన శ్రీవాణి, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావులు ఉన్నారు.

## పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పాయం నామినేషన్

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, నవంబర్ 4 :



తెలంగాణ శాసన సభకు ముచ్చటగా మూడో సారి జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ మొదలైన రెండో రోజు పినపాక శాసన సభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్లను శనివారం దాఖలు చేశారు. నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు పాయం తన నామినేషన్ పత్రాలు అందజేశారు. నోటిఫికేషన్ విడుదలైన మొదటి రోజు శుక్రవారం అభ్యర్థులెవరూ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వైపు తొంగి చూడకపోగా రెండో రోజు పినపాక నియోజకవర్గం నుండి తొలి అభ్యర్థిగా హడావిడిలకు దూరంగా అత్యంత ముఖ్యమైన నేతలతో పాయం సాదా సీదాగా తన నామినేషన్ ప్రక్రియను ముగించారు. ఏ ఫాం, బీ ఫారంలతో మరో రెండు నామినేషన్ పత్రాలు కూడా ప్రక్రియ ముగిసేలోపు దాఖలు చేస్తున్నారని తెలిసింది. రెండో రోజు గడువు ముగిసే సమయానికి రెండు సెట్లతో ఒకే ఒక్క అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు నామినేషన్ పత్రం దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ మండల యువజన సమావేశం

అశ్వాపురం,నవంబర్04,ప్రభాతవార్త.



బీఆర్ఎస్ పార్టీ మండల యువజన సమావేశం నేడు(ఆదివారం) సాయంత్రం 5గంటలకు మంచికంటి నగర్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు హాజరవుతున్నారని, మండల యువజన నాయకులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## తొలుత టీఆర్ఎస్ జెండా మోసిన మురికిపూడి కాంగ్రెస్‌లో చేరిక

అశ్వాపురం,నవంబర్04,ప్రభాతవార్త.



మండలంలో మొట్ట మొదట టీఆర్ఎస్ పార్టీ జెండా మోసిన మురికి పూడి వెంకటేశ్వర్లు శనివారం పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. గతంలో మండలంలో టీఆర్ఎస్ అంటే మురికిపూడి అని, మురికిపూడి అంటే టీఆర్ఎస్ అని మిగతా పార్టీల నాయకులు చెప్పుకునేవారు. టీఆర్ఎస్ పార్టీపై అబిమానంతో నిత్యం పార్టీ కార్యాలయంలోవుంటూ జీవితం త్యాగంచేసినా దళితుడనైన నాకు పార్టీ నుండి కానీ, కేసీఆర్ ప్రభుత్వం నుండి తనకు ఎలాంటి పథకం అందలేదని విసిగి వేసారి కాంగ్రెస్‌లో చేరినట్లు, కాంగ్రెస్ లోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు.

## యువకుని ఆత్మహత్య

పినపాక, నవంబర్ 04, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామ పంచాయతీలోని పోతిరెడ్డిపల్లికి చెందిన గుంజా తిరుపతి (30) శనివారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఏడూళ్ల బయ్యారం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మేము ఎన్నికలు బహిష్కరిస్తున్నాం

**-బండారుగూడెం గ్రామస్తులు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :



మణుగూరు మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయకుండా బహిష్కరిస్తున్నామని బండారుగూడెం గ్రామస్తులు శనివారం తెలిపారు. 2005 నుండి మున్సిపాలిటీ పరిపాలన జరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో మున్సిపాలిటీనా లేక పంచాయతీనా అర్థం కాక ఉపాధి హామీ పనులు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో వస్తున్నారు ఓటు అడుగుతున్నారు తప్ప ఏ పార్టీ నాయకులు కూడా మున్సిపాలిటీ గురించి పట్టించుకోవడం లేదని 18 సంవత్సరాలుగా అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని చెబుతున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ప్రజలందరూ ఎన్నికల ఓట్లను బహిష్కరిస్తున్నట్లు గ్రామ పెద్దలు బండారు శ్రీను, కారం పుల్లయ్య, కుర్సం కన్నయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలం నర్సింహారావు, సోలం నాగేశ్వరరావు, బండారు సుక్కమ్మ, సోలం కుమారి, సోలం పద్మ, కారం నాగరత్నమ్మ, బండారు కాంతమ్మ, కారం సుశీల, బండారు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమితి సింగారంలో హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం సమితి సింగారం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జానకి, రాంప్రసాద్, పుష్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

**-నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలి**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :



మణుగూరు మండల కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ భద్రత కల్పిస్తున్నారు. శనివారం మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం సీఐలు, ఎస్సైలు బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు ప్రత్యేకంగా సీఐలతో కలిసి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ దాఖల అభ్యర్థితోపాటు 5గురికి మాత్రమే అనుమతి ఉంటుందని 5గురి కంటే ఎక్కువ మందికి అనుమతి లేదని తెలిపారు. కేంద్రం నుండి 100 మీటర్ల దూరం వరకు భారికేడ్లు పెట్టినట్లు, ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు సీఐలు ఏ.రమాకాంత్, శివప్రసాద్, రవీందర్, ఎస్సై శ్రీను, రాజేష్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ సేవలపై కళాజాత

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4 :



యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మణుగూరు బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం బ్యాంకు సేవలపై కళాజాత, మ్యాజిక్‌షో కార్య క్రమం నిర్వహించారు. బ్యాంకు సేవలు, డిపాజిట్లు, ప్రమాద భీమా పథకాలు, జన్‌దన్ యోజన, జీవన జ్యోతి, భీమా యోజన, అటల్ పింఛన్, వ్యవసాయ రుణాలు, రూపే కార్డు, విద్య రుణాలు, డ్వాక్రా, జీరో అకౌంట్స్ తదితర అంశాలపై కళాజాతలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ శివకిషోర్, ఫీల్డ్ ఆఫీసర్ గౌతమ్, వీవీవో ఎస్‌కే నఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల అభివృద్ధికి తోడ్పాటు నందించే వారికే మద్దతు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూన్నురుకాపుల అభివృద్ధికి తోడ్పాడునందించే వారికే తమ మద్దతు ఉంటుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్రం అధ్యక్షులు కొండా దేవయ్య అన్నారు. శనివారం పట్టణంలోని కరెంట్ ఆఫీస్‌లోగల హోండాషోరుంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్నూరుకార్పోరేషన్ గురించి రాజకీయ పార్టీలు ఆలోచించాలన్నారు. మున్నూరుకాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సమాజికంగా ఎదగాలని అందుకూ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే మున్నూరుకాపులు గుర్తుకొచ్చే రాజకీయ పార్టీలకు ఈ దఫా స్పష్టమైన హామీ మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుకు సంబందించి ఇస్తేనే మద్దతు ఇస్తామన్నారు. మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రతి నియోజకవర్గానికి నిధులను కేటాయించడంతో పాటు పిల్లలు వీదేశీ చదువుకు సైతం ఆర్థికంగా చేయూత నందించవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు భవనం కోసం కోకాపేటలో 5 ఎకరాల భూమిని కేటాయించందన్నారు. అంతే కాకుండా మెరిటి మార్కులు సాధించిన విద్యార్ధులకు ఉపకారవేత నాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మున్నూరుకాపులందరూ ఏకతాటిపైకి వచ్చి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. రాజకీయ పార్టీలు చెప్పే అబద్దపు హామీలకు మోసపోయే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో మున్నూరుకాపులు ఎవరైనా ఎమ్మెల్యేగా పోటీ చేస్తే వారిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో గ్రామ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో మహిళా, యూత్, సీనియర్ సిటిజన్, ఉద్యోగుల, డాక్టర్లు, అడ్వకేట్స్ కమిటీలను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు పింగళి నరేశ్, నాగేశ్వర్‌రావు, కటకం పద్మావతి, రాజూరి మంజుల, కొక్కు సరిత, దిండిగాల యాదిరెడ్డి, శేషు, పెద్దినేని రామకృష్ణ, రాజూరి వైశాక్, రాఘవరపు రాకేశ్, కామిశెట్టి సైదులు, కామిశెట్టి దుర్గారావు, గూడ గోపాల్, పగడాల చందు, పెద్దినేని హరినాథ్‌బాబు, పోతునూరి మాధవ్, మంద శంకరయ్య, వెంన్నంపల్లి సతీశ్ పాల్గొన్నారు.

## ఇల్లెందులో రెండో రోజు రెండు నామినేషన్లు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబందించిన నామినేషన్ల స్వీకరణ రెండో రోజుకు చేరుకుంది. రెండో రోజు శనివారం కాంగ్రెస్-ఐ నుంచి ఇద్దరు నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు. ఒకరు కోరం కనకయ్య, మరొకరు భూక్య మంగిలాల్ తమ నామినేషన్లను వేశారు. మొదటి రోజు కేవలం ఒకే నామినేషన్ దాఖలైన విషయం విధతమే రెండో రోజు అది కాంగ్రెస్ నుంచి ఇద్దరు నామినేషన్లను వేశారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల అధికారులు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందులోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఎంక్సెండిచర్ అబ్జర్వర్స్ శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఇల్లెందు తహసిల్దార్ రవిబాబు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు దాఖలైన నామినేషన్లు, మొత్తం ఎన్ని నామినేషన్లు దాఖలయ్యే అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ప్రచారానికి సంబందించి ఇప్పటి వరకు ఎన్ని వాహనాలకు అనుమతులు ఇచ్చారనే విషయాలపై చర్చించారు. నామినేషన్ల ప్రక్రియ జాగ్రత్తగా జరిగేలా చూడాలని ఎన్నికల నిబంధనలకు లోబడే అధికారులు పనిచేయాలని సూచించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన వారిలో సంజీవ్‌కుమార్ పౌల్(ఐఆర్ఎస్), అజయ్‌లాల్ చంద్ సోనేజి(ఐఆర్ఎస్) ఉన్నారు.

## వైరా ఆయకట్టు రైతులకు ఎంపి నామ భరోసా

-ఒక టిఎంసి నీరు ఇప్పించండి అంటూ వినతి

- స్పందించిన ఎంపి వెంటనే కలెక్టర్, ఈఎన్‌సికి ఫోన్ చర్చలు-

ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకు వెళ్లడానికి హామీ



**వైరా,నవంబర్04,ప్రభాతవార్త:** వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయాలంటూ ఆయకట్టు రైతులు ఖమ్మంలోని ఎంపి నామ నాగేశ్వరరావు ఇంటికి వచ్చి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎంపి నామ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి చర్చలు జరిపారు. అనంతరం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ మురళీధర్‌తోను మాట్లాడారు. నీళ్ళ ఇబ్బంది ఉన్న పంటలను కాపాడాలని రైతులు ఎదుటనే ఫోన్ చేసి కోరారు. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం సభలకు వచ్చే ముఖ్యమంత్రి కెసిఆర్‌తో కలిసి కొత్తగూడెం నుండి ఖమ్మం హెలికాప్టర్‌లో వచ్చే సందర్భంలో సమస్య గురించి వివరిస్తానని హామీ ఇచ్చారు. కెసిఆర్ సిఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సాగునీటి కష్టాలు చాలా వరకు తీరాయని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ఒక్కటి పూర్తయితే తెలంగాణలో వైరాతో సహా ఎక్కడ సాగునీటి, త్రాగునీటి కష్టాలు ఉండవని అనాననరు. కెసిఆర్‌ని మరోసారి ఆశీర్వదించి నూరుశాతం సాగునీరు ఇబ్బందులు లేకుండా చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆత్మీయ కార్యక్రమం నిర్వహించిన ఎంపి నామ రైతు కుటుంబాలు పిల్లలు, వారి చదువు, ఉద్యోగం ఉపాధి గురించి ప్రతిఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్‌రావు, చిత్తారు సింహాద్రియాదవ్, తోటకూరి పిచ్చయ్య, చీకటి రాంబాబు, బాణాల కృష్ణమాచార్యులు, తోటకూరి రామయ్య, తాటిపూడి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడుతున్న సిపిఎంను గెలిపించండి

**కొణిజర్ల,నవంబర్04,ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎంను అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరబద్రం, సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబాలు కోరారు. శనివారం భూక్యా వీరభద్రం, చెరుకుమల్లి కుటుంబరాలు మండలంలో సిద్దిక్‌నగర్, సింగరాయపాలెం, తీగలబంజర, లక్ష్మీపురం, పెద్దరాంపురం, అంజనాపురం, గద్దలగూడెం వివిధ గ్రామాలు విస్తృతంగా పర్యటించి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశవాద, రాజకీయాలు డబ్బు రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలికి పోడు రైతులు, రైతాంగం, వ్యవసాయ కారినమకులు, మహిళలు, విద్యార్థులు నిరుద్యోగులు సమస్యలపై నికరంగా నిజాయితీగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేపు వైరా నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశానికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిద్దిక్‌నగర్‌లో సిపిఎం సీనియర్ నాయకుల గోరంట్ల మూర్తిరావు కాలు ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన ఆయనను పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గద్దలగూడెంలో జరిగిన సమావేశానికి స్థానిక సర్పంచ్ పుల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తేజావత్ సీతారాములు, చల్లా రాములు, ఎర్రమళ్ళ మాధవరెడ్డి, శాగం కృష్ణారెడినడ, మోదుగు యేసురత్నం, దొడ్డపనేని కృష్ణార్జున్‌రావు, మిద్దె రామారావు, కట్టా రాంబాబు, షేక్ మహబూబ్‌అలి, సంక్రాంతి సుబ్బయ్య, బానోతు హరిచంద్, కావూరి సత్యనారాయణ, చింతపల్లి ప్రసాద్, జట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## హరిప్రియ హఠావో ఇల్లందు బచావో : మాదిగ జేపీసీ



**ఇల్లందు,అర్బన్,నవంబర4, ప్రబాతవార్త:** ఇల్లందు నియోజకవర్గాన్ని కాపాడుకునేందుకు హరి ప్రియ హటావో ఇల్లందు బచావో పేరుతో మాదిగ జేపీసీ అధ్వర్యంలో నియోజకవర్గ వ్యాపితంగప్రచారం చేయనున్నట్లు మాదిగ జేపీసీ జిల్లా అధ్యక్షుడు ఆదూరి రవి,నియోజకవర్గ ఇంచార్జీ ముత్యల శ్రీనువాస్‌లు దళిత సోదరులకు పిలుపునిచ్చారు.శనివారం 6వ వార్డులో నిర్వహించిన ఓ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ,దళితులకు దళిత బంధు పథకం మంజూరీ చేయిస్తామంటు క్యాంపు కార్యాలయం చూట్టు తిప్పుకోవటం తోపాటు,బిఆర్ఎస్ నిర్వహించి అన్ని పార్టీ కార్యక్రమాలకు హజరుకావాలని హెచ్చరికలు జారీ చేయటంతో పాటురాని వారి పేర్లు తొలగిస్తామంటు బెదిరింపులకు దిగారన్నారు.ఇలా ఎన్నికల సమయం వరకు తిప్పుకోని నేడు అదే దళితలను నేటు పట్టించుకోవటం లేదన్నారు.దళితులను మోసం చేసిన ఎమ్మెల్యే హరిప్రియఽకు త్వరతో జరిగే ఎన్నికల్లో గెలవకుండా,డిపాజిట్ దక్కకుండా నియోజవర్గ వ్యాపితంగ ప్రచారం చేయన్నుట్లుతెలిపారు.ఆనాడు ప్రత్యేక రాష్టం కోసం డప్పులన చక్కన పెట్టుకోని ఢీల్లి వరకు ఏలా పోరాటం చేసేమో దళితులను మోసం చేసిన హరిప్రియ ఓటమే లక్ష్యంగ నియోజకవర్గ వ్యాప్తంగ ఇంటింటికి ప్రచారం చేస్తు డిపాజీట్ కుండా దక్కకుండా చేస్తామన్నారు.దళిత బంధు పేరిట మోసం పోయిన దళితసోదరులు అందరు ఏకతాటిపైకి వచ్చి హరిప్రియ ఓటమి కోసం పనియాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మునగలేటి ముత్తయ్య,తగరం కొండలు,దమ్సాలూ్పడి లక్ష్మణ్,స్టీఫన్,తాడూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు వృథాకావద్దు: ఎన్డీ



**ఇల్లందు,అర్బన్,నవంబర4, ప్రబాతవార్త:** భూమి,కోసం భుక్తి కోసం పేద ప్రజలపై సాగుతున్న పీడన నుంచి విముక్తి కోసం పోరాటం చేసి అసువుబాసిన అమరుల త్యాగాలు వృథా కావద్దని పీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ అన్నారు.ఈ సందర్భగ అయన మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యల కోసంపాలక ప్రభుత్వాలతో పోరాటం చేసిన ఎందరో త్యాగమూర్తుల త్యాగాలు మరువలేనివని అన్నారు. శనివారం పాతబస్టాండ్ వద్ద యాకుబ్‌షావళి మాట్లాడారు. పీడిత ప్రజల కోసం అనేక పోరాటలు చేసి అసువులు బాసిన అమరుల త్యాగాలను నేటితరం నాయకులు అదర్శనంగా తీసుకోవాలన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ,పేద ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన నాటి తరం నాయకుల పోరాటలను స్పూర్తిగా తీసుకోని నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యాక్రమంలో సీతారామాయ్య,రాసుద్దీన్,శ్రీనివాస్,ఉమా,మహేందర్ పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం బిజెపికి ఇవ్వండి: నివేదితరెడ్డి

*పెద్దవూర, నవంబర్ 4 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని నాగార్జునసాగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్యే అభ్యర్ధిని శ్రీమతి కంకణాల నివేదితరెడ్డి అన్నారు. శనివారం పెద్దవూర మండలంలోని కొత్తలూరు, తమ్మడపల్లి, శిరసనగండ్ల, పెద్దగూడెం, చిన్నగూడెం గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజలను చైతన్యవంతులు కావాలన్నారు. స్థానిక మహిళగా తనకు ప్రతి కుటుంబం నుండి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో సాగర్ నియోజకవర్గ కన్వీనర్ చనుమల వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు నారాయణరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రంజిత్‌యాదవ్, రాష్ట్ర నాయకులు శ్రీచెన్ను వెంకటనారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కంకణాల శ్రీధర్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జీ శ్రీనుల వెంకట్‌రెడ్డ, మండల అధ్యక్షుడు శ్రీ నరసింహ, గ్రామ పార్టీ నాయకులు శ్రీయుతులు వెంకట్‌రెడ్డి, గోవింద్, శేఖర్, వెంకట్‌రెడ్డి, శేఖర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఫ్యాన్లు బహుకరణ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం 4 సీలింగ్ ఫా ్యన్లను ఆ సంస్థ అధ్యక్షులు సుంకర క్రా ంతికుమార్ ప్రిన్సిపాల్ లక్ష ్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాటా ్లడుతూ గతంలో విద్యార్ధులకు స్పోకేన్ ఇంగ్లీష్ పుస్తకాలు అంది ంచిన క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మీటింగ్ హాల్‌లో ఫ్యాన్లు లేకపోవడం వలన అసౌకర్యంగా ఉందని సహకరించాలని కోరడంతో ఫ్యాన్లను అందజేసి నట్లు తెలిపారు. కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు మరణించగా ఈ సందర్భంగా ఆయ నకు నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, అధ్యాపక బృందం కొప్పు రామకృష్ణగౌడ్, జింకల భాస్కర్, కాసాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్ధిగా డాక్టర్ పిడమర్తి రవిని ప్రకటించాలి

*తుంగతుర్తి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

తెలంగాణ విద్యార్ధి ఉద్యమానికి నాయకత్వం వహించి 182పైగా కేసులతో నెలలకొద్ది జైళ్ల జీవితం గడిపి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఎమె ్మల్యే అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా విద్యార్ధి నాయకుడు మిట్టగడుపుల రమేష్ అన్నారు. తుంగతుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా దాకా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మిట్టగడుపుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపి తెలంగాణ అవతరణ తరువాత రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసి రాష్ట్ర బహుజన గొంతుకగా ఎన్నో సమస్యలపై స్పందించి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన డాక్టర్ రవికి తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించినట్లయితే ఇక్కడ అత్యధిక మెజార్టీగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లు 60వేలకు పైగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెంటనే పిడమర్తి రవిని ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించాలని తుంగతుర్తి ప్రజల పక్షాన తరపున డిమాండ్ చేస్తున్నాం. ఆలస్యం అయినా కొద్ది ఇక్కడి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తీవ్ర అందోళనకు గురవుతున్నారని వెంటనే ఎమ్మెల్యే అభ్యర్ధిగా పిడమర్తి రవిని ప్రకటించినట్లయితే ఇక్కడ ఎసీ ్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాల ప్రవీణ్, తడకమళ్ళ వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, చింతకుంట్ల సైదులు, సుధాకర్ పాల్గొన్నారు.

## కిషోర్‌ను మూడోసారి ఆశ్వీరదించండి

*తుంగతుర్తి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన తుంగతుర్తి ప్రాంతం విద్యా, వైద్యం, రవాణా, వ్యవసాయం మొదలగు అన్ని రంగాల లో వెనుకబడడమే కాకుండా కక్షలతో ఈప్రాంతం రక్తపుటేరులను పారిం చిన చరిత్ర కాంగ్రెస్, టిడిపి పార్టీ, కమ్యూనిస్టు పార్టీలేదన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తుంగతుర్తి నియోజకవర్గానికి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఎమె ్మల్యే అయిన తరువాత నకిరేకల్ నుండి తానం చెర్ల నేషనల్ హైవే కావచ్చు, మానాయికుంట బ్రిడ్జి కావచ్చు, రావులపల్లి బ్రిడ్జి కావచ్చు, వంగమర్తి బ్రిడ్జి కావచ్చు, వైద్య రంగంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి అభివృద్ధి , తుంగతుర్తికి కాళేశ్వరం జలాలు తీసుకవచ్చిన ఘనత గాదరి కిషోర్‌కే దక్కిందన్నారు.

## సిపిఎం అభ్యర్థిని అసెంబ్లీకి పంపించండి



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. శనివారం పేటలో జరిగిన నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో డబ్బు, అవకాశ వాద రాజకీయాలు చేసే వారిని, మతోన్మాద శక్తులను ఓడించాలని కోరారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ క్రమంలో ఈనెల 9వ తేదీ అశ్వారావుపేట నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నామినేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కొక్కొరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, శ్రీధర్, పిట్టల అర్జున్, వీరభద్రం, చిరంజీవి నాయుడు, శ్రీను, వెంకటరత్నం, ఊకే వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ తరపున మెచ్చా నామినేషన్ దాఖలు




*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:*

స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అదికారి కార్యాలయంలో శనివారం బిఆర్‌ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. మెచ్చా నామినేషన్ పత్రమును వారిని బలపరిచిన వ్యక్తి అయిన దొడ్డా శ్రీరామమూర్తి అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అదికారి రాంబాబుకు సమర్పించారు. దీంతో అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించి తొలి నామినేషన్ నమోదు కాబడింది.

## 13న పేటలో కెసిఆర్ సభ

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:*



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఈనెల 13వ తేదీన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రానున్నారు. ఈ మేరకు హైదరాబాద్ తెలంగాణ భవన్ నుండి వచ్చిన సమాచారాన్ని నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి ఉప్పల వెంకట రమణ, నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఊట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు విధించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు మోహన్ విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన నేపథ్యంలో తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేశారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు మోహన్‌రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నిత్యావసర సరుకుల వితరణ

*బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రంలో ఎర్రోజు చంద్రమౌళి తల్లి ఇటీవల మృతి చెందారు. చంద్రమౌళి సైతం అనారోగ్యంకు గురి కావడంతో ఆస్ప త్రుల చుట్టూ తిరుగతూ ఆర్థికంగా కుంగిపోయిన విషయాన్ని పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండి.మోయిన్ దృష్టికి తీసుకెళ్లగా, సమకూర్చిన నిత్యవసర సరుకులను శనివారం సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, తుమ్మల నర్సింహారెడ్డి, ఎలుగల నరేందర్‌లు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.




## స్వల్పంగా తగ్గిన పామాయిల్ ధర

### టన్ను పామాయిల్ ధర రూ.12,196లు



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అక్టోబర్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.12,196లు ప్రకటిస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల ధరను పోల్చుకుంటే అక్టోబర్ నెలకు గాను రూ.35లు స్వల్పంగా తగ్గింది. సెప్టెంబర్ నెలకు గాను టన్ను పామయిల్ ధర రూ.12,231లు ఉండగా ప్రస్తుతం స్వల్పంగా తగ్గడం జరిగింది.

## బిఆర్‌ఎస్‌కు మండల అధ్యక్షుడి బండి రాజీనామా



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో అధికార బిఆర్‌ఎస్ పార్టీకి భారీషాక్ తగిలింది. బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం మండలంలోని నారంవారిగూడెం గ్రామంలోని ఆయన స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో పుల్లారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మెచ్చా ఒంటెద్దు పోకడపోతూ ఎవరిని కలుపుకోకుండా రాజకీయం చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నారని అన్నారు. మండల అధ్యక్షున్ని అయిన నాతో కనీసం సంప్రదించకుండా ప్రచారం కొనసాగిస్తున్నారని బిఆర్‌ఎస్‌కోసం తాను 9సంవత్సరాలుగా కష్టపడ్డా కనీసం గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎప్పటినుండో నాకు గురువని ఆయనతోనే తన ప్రయాణమని అన్నారు. ఈరోజు నాతో పాటు పలువరు బిఆర్‌ఎస్‌కు రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామాను జిల్లా పార్టీ అధ్యక్షునికి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేడు పార్కెలగండిలో జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు

*దమ్మపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పార్కెలగండిలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలుర ఖోఖో జట్ల ఎంపికలు జరగనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్కెలగండిలో గల పంచాయతీ క్రీడాప్రాంగణంలో జరుగుతాయని సెలక్షన్ ఫర్ కన్వీనర్‌గా బి ధర్మ వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మంచి క్రీడానైపుణ్యం ప్రదర్శించిన వారిని నవంబర్ 15,16,17 తేదీల్లో జరుగు తెలంగాణ రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి పోటీల ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తీసుకొని రావాలన్నారు. వివరాలకు పిఇటిలు ఎస్ రామారావు, కల్లూరి వెంకటేశ్వర్లు, ఎస్ ప్రసాద్, పవన్ కుమార్, కృష్ణలను సంప్రదించాలన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు



**కారేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :** అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాంమని, అమరవారుల ఆశయాలను సాధిస్తామని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం కారేపల్లి కామేపల్లి సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో మాధారం గ్రామంలో సభాధ్యక్షుడు వేములపల్లి వీరన్న ఆధ్వర్యంలో కామ్రేడ్ డిక్కుమీయా, హనుమంతరావు, పాయం లక్ష్మీ నారాయణ, సూరపాక లక్ష్మీనర్సుల అమరవీరుల సభ నిర్వహించారు. కామ్రేడ్ పులాకానీ సత్తి రెడ్డి అమరవీరుల జెండాను ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపథా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేశారు. పాలకులకు వ్యతిరేకంగా భూస్వాములకు ఎదురొడ్డి నిలిచారు. దొరలపై తిరగబడి, వేలాది ఎకరాల్లో భూములు ప్రజలకు పంచిపెట్టారని ఆయన అన్నారు. భారత విప్లవ ఉద్యమంలో పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, కాను సైన్యాల్, తరిమేల నాగిరెడ్డి, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, పైలా వాసుదేవరావు, దొరన్న ఎల్లన్న, కుమార్, రాయల సుభాష్ చంద్రబోస్, లింగన్న ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను పేద ప్రజల కోసం ప్రాణాలర్పించారని అన్నారు. ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను వ్యతిరేకించాలని ఆమె పిలుపునిచ్చారాన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్ వి. రాకేష్ మండల నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, రావుల నాగేశ్వరావు (డ్రైవర్) కోయిల శ్రీనివాస్రావు, ధరావత్ సక్రు నాయక్, రాము తాటి పాపారావు, గ్రామ నాయకులు రమేష్ ముక్తి నాగేశ్వరావు, లక్ష్మినారాయణ, కోయిల ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే బి ఆర్ఎస్‌తోనే సాధ్యం

## నాయకుల విస్తృత ప్రచారం





**కారేపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అభివృద్ధి అంటే బి ఆర్ ఎస్ తోనే సాధ్యపడుతుందని మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమా శంకర్ జడ్పిటిసి వాంకుబోత్ జగన్ లు అన్నారు వైరా బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం కోమట్లగూడెం పంచాయితీ గాంధీపురంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ డిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడులూ తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ కి ఓటేయాలని అన్నారు. వైరా అభ్యర్థి మదన్ లాల్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలనీ తెలంగాణలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడం కాంగ్రెస్ వాళ్లకు నచ్చడంలేదన్నారు. మూడు గంటల కరెంట్ చాలని ఒకరు, వచ్చే కరెంట్కు మీటర్ల పెట్టాలని చూసే వాళ్ళు మరోకరు తెలంగాణలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడం కాంగ్రెస్ వాళ్లకు నచ్చడంలేదన్నారు. మూడు గంటల కరెంట్ చాలని ఒకరు, వచ్చే కరెంట్కు మీటర్ల పెట్లాలని చూసే వాళ్ళు మరోకరుమాట్లాడుతున్నరంటే, ఇలాంటి వాళ్ల ప్రజలకు ఏం న్యాయంచేస్తారని ప్రశ్నించారు. 24 గంటల కరెంట్ వస్తే ప్రతిపక్షపార్టీలకు కడుపు నోప్పి వస్తుందని, ప్రజలకు నోణ్యమైన కరెంట్ ఇవ్వడం వాళ్లకు నచ్చడం లేదని మండిపడ్డారు. మాట్లాడుతున్నారంటే ఇలాంటి వాళ్ల ప్రజలకు ఏం న్యాయంచేస్తారని ప్రశ్నించారు.. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాస్, సర్పంచ్ లు బాణోత్ కుమార్, మాలోత్ కిషోర్, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, భూక్య రాంకిషోర్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు కర్లపూడి జయరాజు స్థానిక నాయకులు జగటి నాగేశ్వరరావు, శుభోదన్ రావు, కామలా నాగేశ్వరరావు, అబ్రహం, ఇసం పుల్లయ్య, ఈ శాల వెంకన్న, రజిని, భాను, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో దూసుకుపోతున్న కారు

## గ్యారంటీ లేని పార్టీకి ఓటు వేయవద్దు

## బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి



**వైరా,నవంబర్04,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలో 1,2,3,4,5,12,10 వార్డుల్లో మండలంలోని దిద్దుపూడి, పాలడుగు, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల్లో కారు పార్టీ ప్రచారం దూసుకుపోతుంది. ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరిసూనత ముందుకు పోతున్నారు. గ్యారంటీ లేని పథకాలు నమ్మవద్దని చేసి చూపిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పథకాలు అమలులో ఉందని నాయకులు ప్రచారం నిర్వహించారు. మనసున్న మనిషి ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి నిత్యం ప్రజలతో ఉండే బానోతు మదన్‌లాల్‌ను గెలిపించాలని వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో గ్రామాల్లో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని నాయకులు తెలిపారు. 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పార్టీ సమన్వయకర్తలు కట్టా కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీతప్రసాద్, పెరుమాళ్ళ కృష్ణమూరినత, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, పెరుగు ప్రసాద్, సక్కుబాయి, తన్నీరు జ్యోతి, ఏలూరి నర్సింహారావు, మిట్టపల్లి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరా మున్సిపాలిటీలో మదన్‌లాల్ ఎన్నికల ప్రచారం

**వైరా, నవంబర్04, ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 20,1,2,3,4 వార్డులో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ నేడు పర్యటిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బానోతు మదన్‌లాల్ ఉదయం 8గంటలకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 20వ వార్డుకు చేరుకుంటారు. అక్కడ నుండి ప్రచారం ప్రారంభంతో 1,2,3,4 వార్డులో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆ పార్టీ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు.




## బాధిత కుటుంబానికి ఎస్సై చేయూత



**కారేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :** ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ. తన వంతు సహకారం అందిస్తున్న కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు. ఒకపక్క తన వీధులను నిర్వహిస్తూనే... మరో పక్క సామాజిక సేవలో ఎందరికో ఆదర్శంగా నిలిచారు. నెల రోజుల క్రితం గుట్ట కింద గుంపు గ్రామము మూల మలుపు వద్ద ట్రాక్టర్ ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన సంద్రలగూడెం గ్రామానికి చెందిన పిక్లా తల కాలును కోల్పోవాల్సి వచ్చింది. రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబ పోషణ మొత్తం ఆ యజమాని మీదే ఆధారపడి ఉండడంతో దీనావస్థలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నారు. గ్రామస్తులు అతని ఆర్థిక పరిస్థితిని ఎస్ఐ పుష్పాల రామారావుకు తెలపడంతో.. స్పందించిన ఎస్సై శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పిక్లాను పరామర్శించారు. అధైర్య పడకండి ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు, ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని అండ కొల్పొయిన వారిని దగ్గరకి తీసుకోవడంలో ఉన్నంత ఆనందం సృష్టిలో మరి ఎక్కడ ఉండదని, ఒకరినోకరు సహకారం అందించుకుంటేనే మానవ సమాజం పరికాలాలపాటు నిలబడుతుందని అన్నారు.

## గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం



**కారేపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే టిఆర్ఎస్ పార్టీకే సాధ్యమని గడిచిన పదేళ్లలో అద్భుతమైన అభివృద్ధిని చేసి చూపించిన సీఎం కేసిఆర్ కారు గుర్తుకు ఓటీసీ గెలిపిద్దామని. వైరాలో మదన్ లాల్ కు మెజార్టీ అందిద్దామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నునావత్ కిరణ్ నాయక్ అన్నారు ఈ మేరకు కారేపల్లి మండలంలోని గంగారం తండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షింస్తూ గ్రామంలో నునావత్ కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో గడపగడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక బూత్ కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బండ కార్తీక

**కొణిజర్ల,నవంబర్04,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తెలుగు మీడియం విద్యార్థిని బండ కార్తీక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో అండర్14 కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మార్క్ మాట్లాడుతూ విద్యార్థిని బండ కార్తీక రాష్ట్రస్థాయి కబడ్డీలో కూడా రాణించి మండలానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరి అభినందించి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్‌కి అభినందనలు తెలియజేసూనత త్వరలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జనగామ జిల్లా పాలకుర్తిలో జరుగుతాయని, రాష్ట్రస్తాయిలో కూడా బాగా ఆడిం రాణించాలని తెలియజేశారు. అభినంనదలు తెలిపిన వారిలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కెవిఎల్.నరిసంహారావు, కటారు శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, జిడిఎస్వి రమణ, జె.రవి, శ్రీధర్‌బాబు, సాంబచారి, వెంకటేశ్వర్లు, రాంబాబు, ఎస్.అంజనాదేవి, ఎన్.శైలజ, కె.భాగ్యలక్ష్మి, సునీతరాణి, మైబు తదితరులు పాల్గొన్నారు.

## "మన టీఆర్ఎస్" సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా నారపోగు ప్రసాద్

*తల్లాడ, నవంబర్ 04, (ప్రభాతవార్త)*



"మన టీఆర్ఎస్" సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు ప్రసాద్ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం నామినేషన్ వేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. తాను టిడిపిలో క్రియాశీలకంగా పనిచేశానని, స్థానికుడైన తనను నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తూ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలకు మద్దతుగా నిలుస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా టీఆర్ఎస్ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారుల పరిస్థితి దయనీయంగా ఉందని, వారి సంక్షేమం కోసం పాటుపడతానని ప్రసాద్ అన్నారు.

## నామినేషన్ల పర్వం ముగిశాక కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటిస్తారా..?

### - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

*తల్లాడ, నవంబర్ 04, (ప్రభాతవార్త)*

వందేళ్ళకు పైగా చరిత్ర కలిగిన పార్టీ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై మూడు రోజులు కావస్తున్నా ఇంకా అభ్యర్థిని ప్రకటించకపోవడం చూస్తే నామినేషన్ల ప్రక్రియ ముగిశాక అభ్యర్థిని ప్రకటిస్తారా అని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించి ఇరవై రోజులకు పైగా కావస్తుండగా బిజెపి నాలుగు రోజుల క్రితం ప్రకటించగా ఈ నెల 8వ తేదీన సిపిఎం అభ్యర్థి కూడా నామినేషన్ వేయటం కోసం శనివారం జరిగిన కమిటి నిర్ణయించగా కాంగ్రెస్ అధిష్టానం మాత్రం సత్తుపల్లి అభ్యర్థిగా నేటికి ప్రకటించకుండా కాలయాపన చేస్తుండటంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. అధిష్టానం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందా అనే రీతిలో నేటి వరకు ప్రకటించకపోవడం చూస్తుంటే కాంగ్రెస్ అధిష్టానానికి ఎన్నికల పట్ల ఎంత నిర్లక్ష్య వైఖరి ఉందో దీన్ని బట్టి అర్థమవుతోంది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు కార్యకర్తలు కాంగ్రెస్‌పై మంచి అభిప్రాయమే ఉన్నా అభ్యర్థిని ప్రకటించటంలో పూర్తిగా వెనుకబడి పోయింది. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థి ఎవరో చెప్పలేని నిస్సాహాయక స్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా అధిష్టాన నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిని త్వరితగతిన ప్రకటించాలని కోరుతున్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*ఏర్రుపాలెం,నవంబర్ 4, (ప్రభాతవార్త) :*

మండలంలోని నరసింహపురం గ్రామంలో మంద శ్రీను అనే వ్యక్తి గురువారం గడ్డి మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.తనపై దాడి చేశారని అవమానభారంతో మంద శ్రీను గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు పై దాడి చేసిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని రిమైండర్ కు తరలించినట్లు ఎస్సై సురేష్. తెలిపారు. శ్రీను ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగించే వాడు అదే గ్రామానికి చెందిన నాగబోయిన కాళేశ్వరరావు, కోటా సురేష్ అనే వారిద్దరూ శ్రీనుతో గొడవపడి అతనిని విచక్షణారహితంగా కొట్టారు. ఆసమయంలో మనస్థాపం చెందిన శీను గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్పటల్ కు తరలించగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలకు తావివ్వోద్దని అలా ఏమైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు.

## పురుగుమందు సేవించిన మహిళ మృతి

*కారేపల్లి, నవంబర్ 4, (ప్రభాతవార్త) :*

కడుపునొప్పి తాళలేక పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకున్న మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మిట్యాతండాలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం మీట్యాతండాకు చెందిన బాధావత్ కాంతి (42) తరచూ కడుపునొప్పితో బాధపడుతుండేది. అయితే శుక్రవారం చేనుకు వెళ్ళి వస్తానని ఇంటి వద్ద చెప్పి అక్కడ కడుపునొప్పి భరించలేక పురుగుల మందు సేవించడంతో అక్కడే పడిపోయింది. అది గమనించిన పక్క చేను వారు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో వారు వెంటనే కాంతిని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా శనివారం పరిస్థితి విషమించి, చికిత్స పొందుతూనే కాంతి మృతి చెందింది. మృతురాలి కుమారుడు చంద్రబోస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామారావు తెలిపారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన పొంగులేటి



*కల్లూరు, నవంబర్ 04, (ప్రభాతవార్త)*

పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను సమర్పించేందుకు సిద్ధమైన మాజీ పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి ప్రచార కమిటి కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తన స్వగృహంలో తన మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యమ్మ పాదాలకి నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని రామాలయం, శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం తన తండ్రి స్వర్గీయ పొంగులేటి రాఘవరెడ్డి సమాధి వద్ద ఘన నివాళులర్పించారు. అనంతరం కల్లూరు ఎన్ఎస్‌పిలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పొంగులేటి, తుమ్మల, మువ్వా, కొండూరు, సంభాని, మానవతారాయ్ అభిమానులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో మహిళా ఓటర్లు కీలకం

*కల్లూరు, నవంబర్ 04, (ప్రభాతవార్త)*

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో 1,21,645 మహిళా ఓటర్లు కాగా, పురుషులు 1,16,968 మంది ఉన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల లోపు వారు 8706 మంది యువతీ యువకులు కాగా, వృద్ధులు 4259 ఉన్నారు. వీరిలో అధికంగా మహిళా ఓటర్లు అధికంగా ఉండటం వలన నియోజకవర్గంలో కీలకంగా మారనున్నారు. పోలింగ్ కేంద్రాలు 291 కాగా వీటిలో ఉదయం నుంచి సాయంత్రం గం. 5 లోపు తమ తమ ఓటును వినియోగించుకోనున్నారు. నియోజకవర్గంలో గత మూడు సార్లుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎమ్మెల్యేగా కొనసాగుతూ వస్తున్నారు. నాలుగో సారి బరిలో దిగుతున్నారు. ఈ నియోజకవర్గంలో గెలిచిన వారందరూ రాష్ట్రంలో, కేంద్రంలో ప్రముఖ పాత్ర పోషించారు.

## దొరల పాలన కావాలా.. ప్రజల పాలన కావాలా..

### ఏ వ్యాపారం చేశారని లక్షల కోట్లు సంపాదించారు

### ఖమ్మం రూరల్ మండలంలో పొంగులేటి విస్తృత ప్రచారం



*ఖమ్మం రూరల్, నవంబర్ 04, (ప్రభాతవార్త)*

రాబోయే కురుక్షేత్రంలో దొరల పాలన కావాలా, ప్రజల పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి, కొండాపురం, సీతారామపురం, దానవాయిగూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ వ్యాపారం చేశాడని లక్షల కోట్లు సంపాదించాడో ప్రజలకు చెప్పాలన్నారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో కేసీఆర్ చెప్పాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణని రెండుసార్లు ఒకేపార్టీ తెలంగాణ బిడ్డలను ఎలా చూసుకుందో ప్రజలు గమనించారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిపుణులు డ్యామ్‌లో తప్పులు ఉన్నాయని నివేదిక ఇచ్చారని అన్నారు. మూడో సారి ముఖ్యమంత్రి చేసే మనకు బూడిదే మిగులుతుందన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలన్నారు.

## తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలి..

*రామన్నపేట, నవంబరు4 (ప్రభాతవార్త)*

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజలకు స్వేచ్ఛ,లబ్ది చేకూరుతుందని అన్నారు. అపోహలు, అనుమానాలకు తావు లేదని కాంగ్రెస్ జెండా పట్టిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని,కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని హామీ ఇచ్చారు.

# సత్తుపల్లి వార్త

## గ్రామాలలో ఎమ్మెల్యే సండ్ర వినూత్న ప్రచారం



*సత్తుపల్లి, నవంబర్, (ప్రభాతవార్త):*

ఈనెల 30 జరగనున్న సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

తన ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మహిళలు వినూత్న స్థాయిలో ఆయనకు స్వాగతం పలికారు. నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, లింగపాలెం, అమ్మపాలెం, మర్లపాడు , తదితర గ్రామాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విస్తృతంగా పర్యటిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న వివిధ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. తనను నాల్గవ సారి గెలిపించాలని, ఇప్పటి వరకు కోట్లాదిరూపాయల నిధులతో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, మిగిలిన పనులు తనను నాల్గవ సారి గెలిపిస్తే మిగతా పనులు కూడా పూర్తి చేస్తానని ఈ సందర్భంగా పై గ్రామాలకు చెందిన ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాలలో మహిళలు బిందెలతో నీళ్ల వారపోస్తూ ఆయనకు కుంకుమ తిలకాలు దిద్ది పూలతో స్వాగతం పలుకుతూ గ్రామాల్లోకి సాధరంగా ఆహ్వానించారు. ప్రజల కోసం అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసే సీఎం కేసీఆర్‌ను 3వసారి, నన్ను నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ పాల వెంకటరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల వెంకటరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా కారు ప్రచారం



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 04, (ప్రభాతవార్త)*

గెలుపే లక్ష్యంగా అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తొట్టిపంపు, ఒడ్డుగూడెం, కేసిఆర్ కాలని, మర్రిగూడెం, బుచ్చన్నగూడెం, అబ్బుగూడెం, రాజాపురం గ్రామాలలో ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను,జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరిస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ ప్రచారకార్యక్రమంలో మెచ్చా వెంట ఎంపిపి లలిత, జడ్పిటిసి లాలమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉన్నారు.

## నియామకం

*గోదావరిఖని, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ రామగుండం 1 సంఘటిత, అసంఘటిత కార్మిక విభాగం కన్వీనర్‌గా జనగామ శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ దోపిడీ పాలనను ప్రజలకు వివరించి, రామగుండంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా పని చేస్తానని అన్నారు.

# ఇంటింటా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచారం

## అపూర్వ స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, గిరిజనులు





కామేపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త :

కామేపల్లి మండల పరిధిలోని కొత్త లింగాల గోవింద్రాల, పొన్నెకల్లు, బర్లగూడెం, గరిడేపల్లి గ్రామ పంచాయితీలలో ఎమ్మెల్యే, ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ శనివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా కాలినడకన ప్రచారం నిర్వహించారు. గోవింద్రాల గ్రామ పంచాయితీలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బంజర మహిళలు ఎమ్మెల్యే హరిప్రియకు హారతులు పడుతూ... మహిళలు నృత్యం చేస్తూ ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.... కామేపల్లి మండలంలో రూ. కోట్లతో బీటీ, సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. టేకులపల్ల మండలం సొంత గ్రామం అయితే రాజకీయంగా కామేపల్లి పుట్టినిల్లు అన్నారు. కామేపల్లి ప్రజలు సహకరించి గత ఎలక్షన్‌లో నన్ను భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారని ఎప్పటికీ మర్చిపోలేనని మరల అంతటి మెజార్టీ ఇచ్చి నన్ను గెలిపించవలసిందిగా మీ ఇంటి ఆడబిడ్డగా కోరుకుంటున్నారన్నారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునాత రాందాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్‌రెడ్డి, మండల నాయకులు రాయల చిన్న వెంకటేశ్వర్లు, బైరెడ్డి యుగంధర్‌రెడ్డి, యడ్లపల్లి శేషగిరిరావు, సర్పంచులు జె లూసీ బి కాంతమ్మ, బి రవి, నాగండ్ల లక్ష్మణ్‌చౌదరి, మూడు రాధ శ్రీను, మండల జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్‌నాయక్, బోడేపూడి వీరప్రతాప్, బోడ రాంజీనాయక్, అజ్మీర రాజునాయక్, కన్నమాల రాంబాబు, కన్నమాల వెంకటేశ్వర్లు, గండమాల చందర్‌రావు, అజ్మీర రాందాస్‌నాయక్, దారావత్ రాందాస్‌నాయక్, బట్టు శంకర్‌నాయక్, బానోత్ రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ



వైరా,నవంబర్04,ప్రభాతవార్త:

మహిళా సాధికారిక లక్ష్యంగా పర్పుల్ డిఎన్ఏ సొసైటీ పనిచేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఆర్ఐ చిత్తలూరు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుట్టి పెరిగినా వైరా, పరిసర గ్రామ మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నానని ఆ లక్ష్యంలో భాగంగా 1000 మంది మహిళలకు వివిధ రకాలైన వృత్తుల్లో స్థిరపడే విధంగా ఆర్థిక సహాయాన్ని వారికి కావాల్సిన సామాగ్రిని అందజేయాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా మొదటిసారిగా రూ. 2.10లక్షలు విలువ చేసే 31 కుట్టుమిషన్‌లు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు శనివారం పంపిణీ చేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు మహిళలు లబ్ధి పొందే విధంగా చేస్తామని ఆయన తెలిపారు. లయన్స్‌క్లబ్ విడిజి2 నంబూరు మధు మాట్లాడుతూ మాతృభూమిని ఎవరు మరిచిపోకూడదని, అలా కొంతమంది మాత్రమే గుర్తుంచుకుంటారని, డబ్బులు ఉన్నప్పటికి కొద్దిమంది మాత్రమే వారి సంపాదన నుండి ఇతరులకు సేవా కార్యక్రమాలు చేస్తారని, అటువంటి వారిలో చిత్తలూరి శ్రీనివాసరావు కూడా ఉండటం సంతోషదాయకం అని, వారి తండ్రి అయిన చిత్తలూరి కోటేశ్వరరావు సమక్షంలో కుట్టుమిషన్‌లు అందజేయడం శుభపరిణామం అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, పర్పుల్ డిఎన్ఏ సొసైటీ కార్యదర్శి చౌడవరపు కవిత, ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రినారాయణ, క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, వై.బుచ్చిరామారావు, కొల్లా రాంబాబు, కొమిరిశెట్టి శ్రీధర్, మిట్టపల్లి సత్యంబాబు, ఆదూరి సురేష్‌కుమార్, శ్రీనివాసరావు, మిట్టపల్లి భాస్కర్, సుధాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మదన్‌లాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

కొణిజర్ల,నవంబర్04,ప్రభాతవార్త:

టిఆర్ఎస్ పార్టీ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు శుక్రవారం సింగరాయపాలెం గ్రామంలో నిర్వమించిన ఇంటింటి ప్రచారంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, భారీ మెజారిటీతో మదన్‌లాల్‌ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రరమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, సింగరాయపాలెం గ్రామ ప్రధాన కార్యదర్శి అలవాల తిరుమలరావు, వైరా మత్స్యశాఖ మెంబర్ మంకెన నర్సింహారావు, వార్డు మెంబర్లు చింతనబోయిన బాలయ్య, కంకణాల బసవయ్య, అనుమోలు శ్రీను, దుగ్గినేని శ్రీను, అనుమోలు



సత్యనారాయణ, ఉద్దండు, శ్రీను, జాని, తెల్లబోయిన నర్సింహారావు, భోజన స్వామి, మరిది వీరబాబు, కంకణాల యేసు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట: పడాల

ఆలేరు, నవంబర్ 4, ప్రభాతవార్త:

భారతదేశ ప్రదానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని ఆలేరు నియోజకవర్గం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అద్యక్షతన బారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమలో ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ కార్యవర్గ సభ్యులు సోమ్ వీరరాజు, ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి సుధాకర్ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీసీ నాయకునికి సీఎం ప్రకటించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందని, ఆలేరు గడ్డపై కాషాయం జండా ఎగరడం ఖాయమని అన్నారు. సంఘమిత్ర సేవా సమితి అద్యక్షులు పొట్ల సంపత్‌కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అద్యక్షులు బడుగు జహంగీర్, దుసరి రాఘవేంద్ర, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.




### కొమ్మినేపల్లిలో హ్యాండ్ బోర్‌కు మరమ్మత్తులు

కామేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీలో గత వారం రోజులుగా హ్యాండ్ పంపు రిపేరుకు గురికావడంతో సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూల ఆధ్వర్యంలో శనివారం మరమ్మత్తులను బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ నిర్వహించారు. బోరుకు రిపేరు పనులు నిర్వహించడంతో నీటి ఇక్కట్లు తొలగిపోయాయి.

### బహుజన రాజ్యంతోనే సామాజిక అభివృద్ధి



కొణిజర్ల,నవంబర్04,ప్రభాతవార్త:

తెలంగాణలో బహుజన రాజ్యంతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని, బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వైరా నియోజకవర్గ బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు రాంబాబు మండల పరిధిలోని మునగాల గ్రామ ప్రచారంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడి బహుజనులంతా ఏకమై బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఉదయ్, కొణిజర్ల మండల అధ్యక్షులు కంకణాల శ్రీనాథ్, బిఎస్పీ వైరా నియోజకవర్గ ఇంచార్జి మాడుగుల శరత్, బిఎస్పీ మహిళా విభాగ నాయకురాలు బానోతు రజిని, చిన్నమునగాల కార్యకర్తలు కోట రాకేష్, మేడి అభి, శ్రీను, కాంపెల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఆలేరు, నవంబర్ 4, ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో, శనివారం ఆలేరు పురపాలక సంఘ, బహదూర్ పేట మాజీ గ్రామశాఖ అద్యక్షులు వట్టిపల్లి లక్ష్మణ్, మాజీ బహదూర్ పేట పాల చైర్మన్ కుల్ల జహంగీర్, దొంతుల లక్ష్మయ్య, బర్మ, కిష్టయ్య, సత్తయ్య, సిద్దులు, కృష్ణమూర్తితో పాటు బహదూర్ పేట యువకులు బర్మ శేఖర్, కమ్మంపల్లి శివకుమార్, పరుశరాములు, ఎల్లేష్, ప్రశాంత్, కరుణాకర్, శివసాయి, టీఆర్ఎస్ పార్టీ నుండి పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి బీర్ల ఐలయ్యని అత్యదిక మెజారిటితో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నిరంతర కృషి

చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని వార్డు కమిటీల కార్యవర్గం, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం శనివారం లక్కారంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, పందుల రాజేష్, కళ్లెం దయాకర్, పల్సం శ్రీను, బండమీది వెంటకేశం, యూసుఫ్, పెద్దగోని రమేష్‌గౌడ్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ , కాసర్ల శ్రీనివాస్‌టెడ్డి, చింతల సాయిలు, బొబ్బిళ్ల మురళి, పాలగుడు వెంకన్న, మహిళా నాయకురాలు అబ్బాస్ బేగం , వెలుగు రాంబాబు, శివ పనిచేయాలని తీర్మాణించారు.

# గూడెం గులాబీ మయం






**- సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం**
**- వేలాదిగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు**
**- 80 వేల మందిని తరలించేందుకు ప్రణాళికలు**

**కొత్తగూడెం, నవంబర్ 4 – ప్రభాతవార్త:**

జిల్లాలోని నేటి ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం ముస్తాబైంది. సీఎం సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ప్రసంగించే సభాస్థలితో పాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కేసీఆర్ రాకను పురస్కరించుకొని గులాబీ మయంగా మార్చారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కేసీఆర్‌కు స్వాగతం పలికే భారీ కటౌట్లతో పాటు ఫ్లెకీనసలు, గులాబీ జెండాలు, తోరణాలతో నిండిపోయింది. నియోజకవర్గం మొత్తం అడుగడుగునా గులాబీ మయమైంది. సభకు సుమారు 80 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ఈ భారీ బహిరంగ సభకు డప్పు వాయిద్యాలు, నృత్యాలు, ద్విచక్రవాహనాలు, ఆటో,కార్ల ర్యాలీల ద్వారా పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. సభ విజయవంతానికి ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు పార్టీ శ్రేణులు. వేలాదిగా తరలిరానున్న ప్రజలు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సభ పూర్తయ్యాక ప్రజలను ఇండ్లకు చేర్చేలా ప్రణాళికలు రూపొందించారు. సభ ప్రాంగణంలో ప్రజలు కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటున చేశారు. స్టేడియంలో 150 మంది వలంటీర్లను ఏర్పాటు చేసి సభకు వచ్చిన ౖజలు, కార్యకర్తలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తల కోసం రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు, రెండు లక్షల మంచినీటి ప్యాకెట్లు సిద్ధం చేశారు. వలంటీర్ల ద్వారా మజ్జిగ , మంచినీటిని అందజేస్తారు. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతీ ఒక్కరూ వీక్షించేలా స్టేడియం లోపల, బయట మొత్తం 8 భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేయించారు.



## ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజలు భారీగా తరలిరావాలి**

**ఖమ్మంలో సైకోలు ఉన్నారు, త్వరలోనే వారికి పిచ్చి ఆసుపత్రి కటిస్తాం : మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

నేడు ఖమ్మంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తైనట్లు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్న ఈ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో కొంతమంది సైకోలుగా మారి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఖమ్మం నగరంలో సైకోల కోసం పిచ్చి ఆసుపత్రి కట్టించి వారికి వైద్యం అందిస్తామన్నారు. ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల గ్రౌండ్ స్టేజ్ ఉందని, ఆదివారం జరిగే కేసీఆర్ ఆశీర్వాద సభకు అడ్డంగా ఉందని తొలగించడం జరిగిందన్నారు. మీటింగ్ అయిపోయిన తర్వాత మళ్ళీ అదే స్థానంలో కట్టించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. దీనిపై కొంతమంది ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దానికి నిర్మాణానికి రూ.లక్ష కట్టడం జరిగిందన్నారు. ఆదివారం జరిగే కేసీఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు భారీగా తరలి రావాలన్నారు.

## బీఆర్ఎస్‌లోకి మంగ్య తండా ఉపసర్పంచ్, వార్డు సభ్యులు

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం మంగ్య తండా ఉపసర్పంచ్ సుశీల, 1, 6 వార్డు సభ్యులు సరోజ, మంగమ్మలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మా గ్రామాభివృద్ధిని కాంక్షించి బీఆర్ఎస్లఓ చేరామని, ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ గ్రామానికి ఏమీ చేయలేదు అని వారు అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల కోరిక మేరకు పార్టీలో చేరుతున్నామని, రానున్న ఎన్నికల్లో పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు కోసం పని చేసి, గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, రమేష్, నాగేశ్వర రావు, సక్రు, రవి, ఈరు, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంత డబ్బైనా పంపి నన్ను, తుమ్మలను ఓడించాలని కేసీఆర్ చూస్తున్నారు





**- కేసీఆర్ అహంకారానికి, అధికార మదానికి ఫుల్‌స్టాఫ్ పెట్టాలి**
**- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి**
**-పాలేరు భవిష్యత్ కోసం పొంగులేటిని గెలిపించండి : తుమ్మల**

**నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్తః**

ముఖ్యమంత్రి కేసిఆర్ అహంకారానికి, అధికార మదానికి కాంగ్రేస్ కార్యకర్తలు ఫులిస్టాఫ్ పెట్టే సమయం వచ్చిందని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంత డబ్బైనా పంపి తనను, తుమ్మలను ఓడించాలని చూస్తున్నాడని ఆయన ఆరోపించారు. డబ్బు ఒక్కటే రాజకీయం చెయ్యదని ఆయన అన్నారు. శనివారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు జరిగిన కాంగ్రేస్ బూత్ కమిటీ సభ్యుల, కార్యకర్తల సమావేశంకు మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్ది తుమ్మల నాగేశ్వరరావుతో కల్సి ఆయన హజరైనారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో మనం గెలిపించిన ఎమ్మెల్యేనే అని మెతక వైఖరి అవలంభిస్తే మిమ్మల్ని కూడా కాంగ్రేస్ కార్యకర్తలు అవతలి వారిగానే చూస్తారని ఆయన చెప్పారు. కాంగ్రేస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారికి అండగా ఉంటామని ఆయన చెప్పారు. ముప్పై రోజుల పాటు కష్టపడితే ఆతర్వాత మీకష్టాలు తీర్చే బాధ్యత తాము తీసుకుంటామని ఆయన చెప్పారు. మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరు నియోజ కవర్గం ప్రజల భవిష్యత్తు కోసం పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అత ్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఏకష్టం వచ్చినా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మిమ్మల్ని ఆదుకుంటారని ఆయన చెప్పారు. ఏర్వే అయినా బిఆర్ఎస్‌కు 20 నుంచి 25 సీట్లు మాత్రమే వస్తాయని చెబుతున్నాయన్నారు. గ్రామాలలో కాంగ్రేస్ కార్యకర్తలు అందరూ కష్ట పడితేనే సోనియాగాంధీ కలనెరవేరి ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఆయన చెప్పారు.

ఈ సందర్బంగా నేలకొ ండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వ రరావు తన అనుచరులతో కల్సి పొంగులేటి శ్రీనివా సరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. కాంగ్రేస్‌లో చేరిన వారందరికి వారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే, పలువురు తుమ్మల వర్గంకు చెందిన నాయకులకు కూడా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కండువాలు కప్పి కాంగ్రేస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వర రావు నేలకొండపల్లి, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, రేగూరి వాసవి, జిల్లా కాంగ్రేస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మానుకొండ రాధాకిశోర్, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, ముత్తినేని వీరయ్య, యెనికె జాపనకిరామయ్య, కడియాల నరేష్, కోనేరు కిశోర్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ పాల్గొన్నారు.